జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## అసలును పోలిన నకిలీ నోట్లు
### అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ

న్యూఢిల్లీ,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీదారులు అత్యంత పకడబ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి

మిగతా1 2లో..

## చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

**ఆచూకీ లేకుండా పోయిన పిల్లలను కనిపెట్టండి**
**ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణా పై సర్వోన్నత

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 22 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 47 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

### ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల
### సంతాపం తెలిపిన ప్రపంచనేతలు
### మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం



న్యూఢిల్లీ,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు.కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు.

మిగతా 2లో..

# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

### ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో సిఎం రేవంత్
### ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ పెవిలియన్
### పెవిలియన్‌లో భారత రైజింగ్ బృందం



హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి

మిగతా 2లో..

# పసుపుబోర్డు ఘనత మాదే

### బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం
**కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా**
**ప్రాణహిత చేవెళ్ల చేపట్టివుంటే నిజామాబాద్‌కు నీరందేది**
**నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రి ఉత్తమ్**
**పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల**



నిజామాబాద్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో రైతు సభలో మాట్లాడుతూ ..నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సూచించారు. కాళేశ్వరంతో కొత్తగా ఆయకట్టు పెరగలేదని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు

మిగతా 2లో..

## మజ్లిస్ కోసమే పోటీకి భారాస దూరం

**ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి**
**మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కెసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నారన్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ- చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్

మిగతా 12లో..

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

### 8మంది మావోయిస్టుల మృతి

రాంచీ,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ (కోబ్రా) దళాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 5.30 గంటల సమయంలో లుగు కొండల ప్రాంతంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరిగాయి. పోలీసుల కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఘటనా స్థలంలో ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లతోపాటు- భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ప్రాంతంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కాగా, ఈ నెల 14న జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లాలో 11 మావోయిస్టు బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా బాక్రబేదా అటవీ ప్రాంతంలో రెండు ఐఈడీలను గుర్తించారు. వాటిని బాంబు స్క్వాడ్ సిబ్బంది నిర్వీర్యం చేసిన విషయం తెలిసిందే.






## తెలుగు రాష్ట్రాల జడ్జీల బదిలీ

హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.

## తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం


**మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం భట్టి**

ఖమ్మం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్

మిగతా 12లో..

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

- ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు
- సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చ డానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## చైనా, అమెరికా మధ్య సుంకాల వార్

- భారీగా పెరిగిన బంగారం ధరలు
- లక్ష మార్క్‌ను దాటిన తులం ధర



న్యూఢిల్లీ,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం. ఈ క్రమంలో బంగారం సరికొత్త రికార్డును నమోదు చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. దేశీయంగా లక్ష రూపాయల మార్కును అందుకుంది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు రూ.20 వేలకు పైనే పెరగడం గమనార్హం. డిసెంబర్ 31న సుమారు రూ.79 వేలు ఉన్న పసిడి ధర.. గడిచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగింది. అటు వెండి ధర సైతం కిలో మళ్లీ రూ.లక్షకు చేరువవుతోంది. గతంలో ఓసారి లక్ష మార్కును దాటిన వెండి.. ప్రస్తుతం రూ.99,299 పలుకుతోంది. అటు- మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96 వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్స్‌లో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1621 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875 వద్ద గరిష్ఠాన్ని తాకింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా- చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సంపాదకీయం

## మద్దతు ధరలు..ధాన్యం సేకరణ..ఓ మిథ్య !

ఏటా ధాన్యం సేకరన ఓ ప్రహసనంగా మారింది. ధాన్యం పండిస్తున్న అన్నదాతలను అభినందించి, ధాన్యం సేకరించాల్సన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిసతున్నాయి. ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామని ప్రభుత్వాలు చెప్పడం. క్షేత్రస్థాయిలో అలాంటి ఏర్పాట్లు పెద్దగా లేకపోవడం గమనించవచ్చు.

నేటికీ సమగ్ర వ్యవసాయ విధానంపై కేం÷-దరం కూడా ఆలోచన చేయడం లేదు. దీనిపై సమగ్రంగా చర్చించాలన్న ధోరణి కానరావడం లేదు. దేశంలోని అన్నదాతలను ఆదుకోవడంతో పాటు.. దేశానికి అన్నం పెట్టాలన్న దూరదృష్టి నేతల్లో కొరవడింది. ఏం చేస్తే దేశంలో ప్రజలందరికి ఆహార ధాన్యాలు దక్కగలవో చర్చించడం లేదు. పంటలు పండుతున్నా అందరికీ ఆహారాధాన్యాలు నేటికీ అందుబాటులోకి రావడం లేదు. సాగుచట్టాలను రద్దు చేసిన తరవాత కూడా ప్రధాని మోడీ ఈ సమస్యల పై చర్చించడం లేదు. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేస్తానన్న హామీలు మాటలకే పరిమితం అయ్యాయి. సన్నకారు రైతులకు అండగా ఉన్నానని,ఏటా 6వేల కోట్లు వారి ఖాతాల్లో వేస్తున్నానని ప్రధాని మోడీ గొప్పగా ప్రకటించు కోవడం తప్ప సమగ్ర వ్యవసాయ విధానానికి శ్రీకారం చుట్టడం లేదు. నిజానికి ఖాతాల్లో డబ్బులు వేయడం కాకుండా వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లాలో ఆలోచించడం లేదు. గ్రామాలను ఆధారం చేసుకుని వ్యవసాయాన్ని పాడి పరిశ్రమను, కోళ్ల పరిశ్రమను ఉమ్మడిగా అభివృద్ధి చేయాలి. దీంతో గ్రామీణ వృత్తులకు కూడా ఆసరా దక్కుతుంది. కానీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. అకాల వర్షాల కారణంగా భారీగా పంటలు దెబ్బతింటున్న సందర్భంలో వారికి సకాలంలో పరిహారం అందడం లేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 33 శాతానికంటే ఎక్కువ మొత్తంలో పంటలు దెబ్బతింటేనే నష్టపరిహారానికి సిఫార్సు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతున్న నష్టం లెక్కల్లోకి రావడం లేదు. పంటనష్టం అంతకు మించి ఉంటేనే వ్యవసాయాధి కారులు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గత కొన్నేళ్లుగా బీమా చేస్తున్న రైతులకు పరిహారం అందేది నామమాత్రంగానే ఉంటుంది. వేల సంఖ్యలో రైతుల పంట నష్టం జరిగినా, రైతులకు అందుతు న్నది మాత్రం తక్కువగానే ఉంటుంది. వర్షాలు కురియడం,పంటను నష్ట పోవడం కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నా అందడం లేదు. బీమా నిబంధనల ప్రకారం నష్టం 33 శాతం దాటితేనే పరిహారం వచ్చే అవకాశం ఉంది. ఈ నిబంధనలను మార్చాల్సి ఉంది. ఇన్సూరెన్స్ ఉన్న రైతులందరికి పరిహారం దక్కడం లేదు. భారీ వర్షాలతో నష్టపోతే రుణాలు తీసుకున్నవారికి ఈ బీమాను అమలు చేయక పోవడంతో రైతులపై అదను భారం పడుతోంది. నిబంధనల ప్రకారం ఐదేళ్ల ఉత్పత్తి ఆధారంగా ఎంత పంటనష్టం జరిగితే అంతే మొత్తాన్ని అందించనున్నారు. అకాల వర్షాలు భారీగా పంట నష్టాన్ని కలిగించి, రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను కాపాడు కునేందుకు రైతులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావడం లేదు. అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ సమస్యలను అన్నీ చర్చించాలి. తెలుగు రాష్ట్రాల్లో పంట ఏదైనా అమ్ముకోవడం ఓ పెద్ద ప్రహనంగా మారింది. ధాన్యం మార్కెట్లోకి తెచ్చిన తరవాత సవాలక్ష కొర్రీలు పెట్టి రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు. చట్టసభల్లోనూ, బయటా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనుకనీసంగా చర్చించడం లేదు. ప్రపంచానికి అన్నం పెట్టే స్థితిలో భారతదేశం ఉన్నా..వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మాత్రం పాలకులు ముందుకు రావడం లేదు. పక్కా మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం, భారీగా పండుతున్న పంటలను కొనుగోలు చేసే వ్యూహం ప్రదర్శించడం లేదు. పంటల కొనుగోలు సమయంలో సరైన వ్యూహంతో ప్రభుత్వాలు చర్య తీసుకుంటే ఇబ్బందులు రావు. కలెక్టర్లతో ఇటీవల తెలంగాన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించి పంటల కొనుగోళ్లకు పక్కాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎపిలో మంత్రి అచ్చన్నాయుడు కూడా పంటల కొనుగోళ్లకు ఏర్పాట్లు చేశామన్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్...నీటి సరఫరా, రైతుబందు కింద పెట్టుబడి సాయం...రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకం అమలవుతున్నాయి. ఇన్ని పథకాలు ప్రవేశ పెట్టి పంటలు కొనుగోలు చేయకపోతే ఎలా? పంటలు అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కితే రాజకీయం ఎలా అవుతుంది.? గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పంటలు కొనుగోలు చేయాలని కోరుకోవడం ఏటా ఓ ప్రహసనంగా మారింది. ఇది ఒక్క తెలంగాణ సమస్య కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. సీజన్ లో సకాలంలో పంటలు కొనుగోలు చేసి డబ్బులు ముట్టచెప్పితే చాలు.. రైతు సమస్యలు సగం తీరినట్లే. కానీ మార్కెట్ యార్డుల్లో పడిగాపులే రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. దానికితోడు గిట్టుబాటు ధరలు రావు. అన్నీవున్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా కొనుగోళ్ల విషయంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్రం పెద్దగా కార్యాచరణ చేపట్టడంలేదు. పంట ఏదైనా డిమాండ్ ఉండదు. అమ్ము కోవడానికి అష్టకష్టాలు పడాల్సిందే. ఇకపోతే దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా ప్రచారం కానరావడం లేదు. కొంతమంది రైతులు ఎరువులు ఎక్కువ వేస్తే దిగుబడి పెరుగుతుందని అనుకోవడం వల్ల మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడుతున్నారు. దీంతో భూసారం దెబ్బతింటోంది. అలాగే ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటోంది. ఏటా దేశంలో రైతులు పంటలు పండించి గిట్టుబాటు ధరల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొంది. గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతరత్రా తాయిలాలు ప్రకటిస్తూ ప్రభుత్వాలు రైతన్నలను మోసం చేస్తున్నాయి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని..మార్కెట్‌కు తీసుకుని వచ్చిన పంటలను సకాలంలో కొనుగోలు చేయాలన్న రైతులకు నిరాశే ఎదురవుతోంది. ప్రధానంగా వరి,కంది, మిర్చి, పత్తి, ఎర్రజొన్న, పసుపు రైతులు బాధలు వర్ణనాతీతం. ఆర్థికంగా తాయిలాలు ఇవ్వడం కాకుండా సమస్యలను చర్చించి విధానాలు రూపొందించాలి. కెసిఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధును ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం..పంటల కొనుగోళ్లకు సంబంధించి నిర్దిష్ట విధానాలు అమలు చేయడం లేదు. మార్క్‌ఫెడ్, సిసిఐలు రంగంలోకి దిగినా ఫలితం దక్కడంలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ-నామ్ అంటూ అట్టహాసంగా ప్రకటనలు చేసినా రైతులకు మేలు చేకూర్చలేదు. పంటలను గిట్టుబాటుధరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏటా రైతులు రోడ్డెక్కడం.. దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం మామూలు విషయంగా మారింది.గిట్టుబాటు ధరలతో పాటు కొనుగోళ్ల కోసం పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన కరువవడంతో రైతులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పంటలు మార్కెట్‌కు వచ్చే సమయంలో పక్కాగా కొనుగోళ్లు సాగాలి. గిట్టుబాటు ధరలు దక్కాలి. దళారుల మోసాలు అరికట్టాలి. అప్పుడే కొంతయినా ఊరట దక్కగలదు.

# ఎస్సీ కార్పొరేషన్ లో అక్రమ ప్రమోషన్లు.!

**212 జీవోకు వ్యతిరేకంగా అపాయింట్ అయిన అనర్హులకు ఈడీలుగా ప్రమోషన్లు!**
**డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీ దందాలో పది లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు..**
**ప్రభుత్వ నిబంధనలు, హైకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ఇద్దరు ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చిన వైనం**
**తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ లో మేనేజింగ్ డైరెక్టర్ ఇష్టారాజ్యం!**
**ఫైల్ నెం.A1/60/2020 నకు ప్రభుత్వ ఆమోదం రానేలేదు..**
**గ్రీన్ ఇంక్ సంతకాలు, హైర్ వెహికిల్స్ వాడకం...**
**చైర్మన్ ఆదేశాలు తుంగలో తొక్కి, దళితుల సొమ్ముతో అధికారుల ఎంజాయ్..!**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కో-ఆపరేటివ్ దేవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎస్సీ కార్పొరేషన్)లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల బుద్ధి ఇంకా మారడం లేదు. గత ఫిబ్రవరి 20న ఈ కార్యాలయ జనరల్ మేనేజర్ అయిన బొప్పూరి ఆనంద్ కుమార్ ను లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటన జరిగి సరిగ్గా రెండు నెలలు గడువక ముందే ఇక్కడ మరో అవినీతి బాగోతానికి అధికారులు తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి




వెళితే, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్లానింగ్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) గా పని చేస్తున్న కే.బ్రహ్మచారి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం లిమిటెడ్ (జిల్లా కార్యాలయం)లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) విధులు నిర్వహిస్తున్న జి.శ్యాంసుందర్ ఈరువురికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా (ఈ.డి) పదోన్నతులు కల్పిస్తూ, డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీ (డిపిసి) ఏకగ్రీవంగా తీర్మానం చేసి, ఎస్సీ డెవలప్ మెంట్ శాఖను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆమోదం కొరకు పంపడం జరిగిందని తెలుస్తోంది. సంబంధిత అక్రమ ప్రమోషన్ల ఫైలు నెంబర్ A1/60/2020.

అయితే ఈ ఇద్దరూ మొదట నల్లగొండ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ లో డైలీ వేజ్ క్రింద సెక్షన్ రైటర్లుగా నియామకం కాబడిన తొలినాళ్లలోనే నాటి ప్రభుత్వ జీవో ఎం.ఎస్ నెంబర్ 212 తేదీ. 22-4-1994 ను పరిశీలిస్తే వీరిద్దరూ నాటి ప్రభుత్వ నిబంధనల ప్రకారం డైలీ వేజ్ నుండి రెగ్యులర్ సర్వీస్ లోకి తీసుకోవడానికి అప్పటికే ఇరువురికి కూడా ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి కాకపోవడం, వీరు నిర్వహిస్తున్న సెక్షన్ రైటర్ అనే ఉద్యోగం ప్రభుత్వ సాంక్షన్ పోస్ట్ కూడా కాదనీ సంబంధిత జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు. నాటి ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారులు వ్యక్తిగతంగా సృష్టించుకున్న సెక్షన్ రైటర్ అనే ఉద్యోగానికి సంబంధిత 212 జీవో ప్రకారం ప్రభుత్వ ఫైనాన్స్ విభాగం నుండి వీరికి ఎలాంటి క్లియరెన్స్ లు ఇవ్వలేదని తెలుస్తోంది. దీంతో చేసేది ఏమీ లేక ఈ ఇద్దరు ఉద్యోగులతో పాటు మరో ముగ్గురు సైతం ఇదే రకం ఉద్యోగం నిర్వహిస్తూనే ఈ మధ్యలోనే ఆ ముగ్గురు రిటైర్మెంట్ అయ్యారని సమాచారం.

గతంలో ఈ ఇద్దరు ఉద్యోగులు తమను జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేయాలని హైకోర్టును సంప్రదించగా, వీరిని జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగానికి కూడా ప్రమోట్ చేయడానికి వీలులేదని 2007లో నాటి నల్లగొండ జిల్లా కలెక్టర్, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ అయిన విజయానంద్ ఐఏఎస్




హైకోర్టులో వీరికి వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ హోదాలో తన అఫిడవిట్ ను దాఖలు చేసినట్లు తెలుస్తోంది. కలెక్టర్ అఫిడవిట్ అనుసరిస్తూ హైకోర్టు వీరి కేసును కొట్టివేసింది. ఆ తర్వాతి కాలం అనంతరం వీళ్ళ ప్రమోషన్ల దందా జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి మొదలైతే, ప్రస్తుతం వీరి ప్రస్థానం నేడు అక్రమంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా ప్రమోషన్ పొందే స్థాయికి చేరుకుంది.

**డిపార్ట్ మెంటల్ ప్రమోషన్ కమిటీలో ఇంత నిర్లక్ష్యమా?**

ఒక ప్రభుత్వ ఉద్యోగికి పదోన్నతి కల్పిస్తున్నప్పుడు ప్రతి శాఖలో డిపిసి ఉంటుంది. ఈ ప్రమోషన్ కమిటీలో సుమారు ఆరుగురు ఇతర శాఖలకు చెందిన అధికారుల బృందం పరిశీలనలో ఈ కమిటీ ప్రభుత్వ నిబంధనలు అన్నిటినీ కసరత్తు చేసిన అనంతరం తుది నిర్ణయాన్ని ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. ఈ కమిటీకి చైర్మన్ గా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ దే పూర్తి బాధ్యతగా నిర్వహిస్తారు. తన సొంత శాఖలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు అక్రమ మార్గాన ఇంత దూరం రావడమే శాఖ పరమైన పెద్ద పొరపాటు. గత సర్వీస్ రికార్డులు, జీవోలు, సంబంధిత కోర్టు కేసులు, ఇవన్నీ పరిశీలనకు తీసుకోకుండానే అవలీలగా ఈ ఇద్దరు ఉద్యోగులకు ఈడీలుగా ప్రమోట్ చేస్తూ ఏకగ్రీవంగా ఆరుగురు అధికారుల బృందం ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి సిఫార్సు చేయడం వెనుక పెద్ద తతంగమే జరిగినట్లుగా ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. ఈ ప్రమోషన్ల దందా వెనుక పది లక్షలు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**చైర్మన్ ఆదేశాలు తుంగలో తొక్కి, దళితుల సొమ్ముతో అధికారుల ఎంజాయ్..!**

కార్పొరేషన్ లో జరిగిన ఈ తంతు ఇలా ఉండగానే అక్రమంగా డీపీసీ తీర్మానం ముఖ్యమంత్రి కార్యాలయానికి ఇలా పంపుకున్నారో లేదో, ప్రభుత్వము నుండి ఇంకా ఆమోదం రాకుండానే అప్పుడే ఈ అక్రమ అధికారులు ఈడి స్థాయి హోదాలో ఎస్సీ కార్పొరేషన్ సొమ్మును ఎంజాయ్ చేయడం మొదలుపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రీన్ ఇంకు పెన్నులతో సంతకాలు, హైర్ వెహికిల్స్ వాడుతున్నట్లు తెలుస్తోంది. తన కార్పొరేషన్ లో జరుగుతున్న ఈ అక్రమ ప్రమోషన్ల వ్యవహారాలు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ అయిన నగరిగారి ప్రీతం దృష్టికి రావడంతో ఆయన విచారణ చేయడానికి ప్రయత్నిస్తే, మీకు కార్పొరేషన్ అడ్మినిస్ట్రేషన్ లో వేలు పెట్టడానికి అధికారాలు లేవని మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ ప్రీతంకు అడ్డు తగులుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అక్రమ ప్రమోషన్ల దందా వెనకాల ఒక ఐ.ఎఫ్.ఎస్, ఇద్దరు ఐ.ఎ.ఎస్ లు కలిసి చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి.

# పసుపుబోర్డు ఘనత మాదే

మొదటిపేజీ తరువాయి..

మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు- వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు రైతులకు ఉపయుక్తంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్ధంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు- వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు- చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలు ఉన్నా రూ. 33 వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామని అన్నారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తుమ్మల మాటిచ్చారు. రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి.. ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. 24 గంటల్లో పంట కొని.. వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయిస్తామని చెప్పారు. అన్నదాతలు ఆదాయం ఉన్న పంటలను పండించాలని సూచించారు. ప్రకృతి, క్రిమికీటకాలు, వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తున్నా వారిని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు- కోసం కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఓటేసినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని...ఇది రైతు ప్రభుత్వమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రైతులను విదేశాలకు తీసుకెళ్లాలని మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీ-లతో పాటు- సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లకు పైగా గెలుస్తామని ధీమా వ్యక్త చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాట నిలబెట్టు-కునేలా పాలన అందిస్తామని చెప్పారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో సీల్టు తీసి సాగునీరు పెరిగేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఎందుకూ పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్లు- ఖర్చు చేసి వృథా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదని బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.




## అసలును పోలిన నకిలీ నోట్లు

మొదటిపేజీ తరువాయి..

వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడించింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడించింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు- అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు ప్రజలు కూడా అసలేదో, నకిలీ ఏదో తెలుసుకోలేక కంగారు పడాల్సిన దుస్థితి ఏర్పడింది.

## చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది.నవజాత శిశువులను లక్షల రూపాయలకు అమ్ముతున్నట్లు- వచ్చిన వార్తలపై జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ ఆర్ మాధవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. 'ఆ ఆరుగురు చిన్నారుల ఆచూకీని గుర్తించండి. పిల్లలను అమ్ముతున్న, కొంటున్న వారిని చట్టం ముందు నిలబెట్టండి. వారందరూ నిందితులే. వారంతా సమాజానికి పెద్ద ముప్పుగా పరిణమించారు' అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. పిల్లల అక్రమంగా రవాణా చేసేవాళ్లు హంతకులకంటే ప్రమాదకరమని జస్టిస్ పార్థివాలా అన్నారు. 'ఎవరైనా ఒక వ్యక్తిని హత్య చేస్తే దాని వెనుక పలు కారణాలు, ఉద్దేశాలు ఉంటాయి. ఆ తర్వాత అతడు మరో హత్య చేయకపోవచ్చు. కానీ పిల్లలను కిడ్నాప్ చేసి అమ్మేవారు ఆ నేరాలకు మళ్లీమళ్లీ పాల్పడుతున్నారు. వారు ఈ సమాజానికి హంతకుల కంటే ప్రమాదకరమైనవారు' అని సుప్రీంకోర్టు ఆందోళన వెలిబుచ్చింది. ఢిల్లీలో పిల్లల అక్రమ రవాణా రాకెట్ వెనుకున్న కీలక సూత్రధారిని వెంటనే పట్టు-కోవాలని పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో చిన్నారులను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు విక్రయిస్తున్నారని, దీని వెనుక ఒక పెద్ద ముఠా పనిచేస్తున్నట్లు- వార్తలు వస్తున్నాయని పేర్కొంది.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నూమూత

మొదటిపేజీ తరువాయి..

ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు-. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు.

**CHANGE OF NAME**

I, AKBAR S/O EKBAL (old name) born on 11-10-1977 at Gudihathnoor earlier was Holding Passport No. H0389428 DT: 18-08-2008 hereby changing my Name and henceforth in future I would be known as AKBAR THARANI S/O EKBAL (new name) H.No. 2-76 Gudihathnoor, Dist Adilabad -504308 Telangana State.

DECLARANT.
AKBAR THARANI
S/O EKBAL

Place: Gudihathnoor
Date: 21-04-2025

## భరత నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు హర్షణీయం

**– ఎమ్మెల్యే ఏలేటి**



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** భారత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన భరత నాట్య ప్రదర్శనల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పిన నాట్య బృందం వారిని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అభినందించారు. నిర్మల్ జిల్లా నృత్యమాల నాట్య అకాడమీలో గురువు అంజలి ఆధ్వర్యంలో శిక్షణ పొంది జాతీయ, రాష్ట్ర స్థాయిలో పాల్గొని అవార్డులు పొందడం హర్షణీయమని కొనియాడారు. చదువుతోపాటు కళా నైపుణ్యాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, లక్ష్మణ చాంద మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

**–అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్21 (ప్రజాజ్యోతి) :** రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. జిల్లా లోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిడిఎం నాబార్డ్ వీరభద్రుడు, సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రాధా రాథోడ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల విధి విధానాలలో అరులైన నిరుపేద లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని అన్నారు. చివరగా మండల ప్రత్యేక అధికారి ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అమీర్ ఖాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోమార్పేట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పిఎ సి ఎస్ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని సోమార్పేట్ గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు రైతులు దళారులను ఆశించకుండా కేంద్రంనికీ ధాన్యం తరలించాలన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కరిపే శ్రీనివాస్ గోపాల్ బిక్కీ రాజన్న గాజుల గంగన్న రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



**లక్షెట్టిపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామ జాతీయ రహదారిపై నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మునుగంటి చంద్రశేఖర్ అనే 51సంవత్సరాల వ్యక్తి మృతి చెందడం జరిగింది.మృతుడు వెంకట్రావుపేట గ్రామానికి చెందిన వాడు. ఆదివారం రోజున మధ్యాహ్నం మృతుడు తన పురోహితం పని ముగించుకొని తిరిగి వెంకట్రావుపేటకు బైక్ నడుపుకుంటు వెళ్తుండగా వెనకాల నుండి బెలినో కార్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు హైదరాబాద్ ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూతురు జాహ్నవి పిర్యాదు మేరకు వాహన డ్రైవరుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## ఉపాధి పనులను పరిశీలించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి




**కాగజ్ నగర్ రూరల్: ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) :** ఈరోజు కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపడుతున్నటువంటి కందకాలు పనిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బుద్ధ రమేష్ పరిశీలించడం జరిగినది. అనంతరం పనుల వద్ద కల్పిస్తున్నటువంటి సౌకర్యాలు మరియు సగటు కూలీ రేటు 3%౦%7 రూపాయలు వచ్చే విధంగా పనిచేయాలని. ప్రతి ఒక్కరు వంద రోజుల్లో పని పూర్తి చేసుకోవాలని కూలీలతో మమేకమై చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు సోయబ్.. పంచాయతీ కార్యదర్శి సలీం పాల్గొన్నారు.

## భూ భారతి ద్వారా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా

- దరఖాస్తుల క్రమబద్ధీకరణచెప్పడతాం
- అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** రైతులకు భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) – 2025 చట్టాన్ని తీసుకువచ్చిందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. బాసర రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అభ్యంతరాలుంటే కలెక్టర్ వద్ద అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అనంతరం రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపిడిఓ అశోక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను అదనపు కలెక్టర్ ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. ప్రతి సోమవారము ఉదయం 10:30 నుంచి 11 గంటల మధ్యలో, దూర ప్రాంత ప్రజలు 91005 77132ను సంప్రదించడం ద్వారా తమ సమస్యలను తెలుపవచ్చునన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం

**కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్21 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం భూసమస్యలకు శాశ్వత పరిష్కారమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని కారేగాం గ్రామంలో సోమవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో ధరణి వ్యవస్థతో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇప్పుడు భూభారతి చట్టం వాటికి సరైన పరిష్కారం అందించనుందని వివరించారు. ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రైతులు తమ హక్కులను చట్టబద్ధంగా నమోదు చేసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ఓఆర్ అప్డేషన్, సక్సెషన్, మ్యుటేషన్ వంటి సేవలు భూభారతిలో సులభంగా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కొత్త చట్టంతో 90 శాతం భూసమస్యలు తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, కేవలం 10 శాతం మాత్రమే ఆర్డీవో, కలెక్టర్ స్థాయికి వెళ్తాయని చెప్పారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం రైతులు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. భూభారతి మార్గదర్శకాలను పవర్‌పాయింట్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాథోడ్ సుదర్శన్, తహసీల్దార్ శ్రీకాంత్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మస్కాపూర్‌లో పచ్చళ్ల యూనిట్ కేంద్రం ప్రారంభం




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** భారత ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పతకం సహకారంతో మత్స్యగ్రంథి మల్టీస్టేట్ ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.(వెజ్%ఇ% నాన్ వెజ్ పచ్చళ్ళ తయారీ కేంద్రం) సోమవారంనిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో మొదటి యూనిట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ నాబార్డ్ డిడిఎం వీరభద్రు మత్స్యగ్రంథి చైర్మన్ రాజయ్య మత్స్యగ్రంథి చీఫ్ ప్రమోటర్ పుల్లబోయిన రాజయ్య మత్స్యగ్రంథి జిల్లా ఇంచార్జ్ పిట్టల విజయ బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ ఆకులశ్రీనివాస్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అంకంమహేందర్ బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ పిట్టలభూమన్న, చిలుకూరి. తిరుమల గిరి ఇనుముల స్వామి నల్లరవీందర్ రెడ్డి, పడిగేలా అశోక్ కంతి.లింబాద్రి, పన్నెల.సురేష్, పంజాల.శివ, శాతం పోతారాజు, అడిదెల.మహేష్, బాశెట్టిసుధాకర్, ఐనవేనినర్సయ్యసొసైటీ యూనిట్ సభ్యులు,బీజేపీ నాయకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు

## నిమిషాల వ్యవధిలో రోడ్డు ప్రమాద ఘటనని చేధించిన ఎస్ఐ జి సురేష్




**లక్షెట్టిపేట ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** వివరాలలోకి వెళ్తే ఆదివారం రోజున లక్షెట్టిపేట మండలం పరిధిలో ఎల్లారం గ్రామం వద్ద జాతీయ రహదారిపై సుమారు మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో కారు బైకు ఢీకొని ప్రమాదం జరగా సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అక్కడ ఉన్న సీసీ కెమెరాల సహాయంతో ప్రమాదం చేసిన కారుని గుర్తించి పట్టుకోవటం జరిగింది.కాగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.చాక చక్యంగా వ్యవహరించిన ఎస్ఐ ని పలువురు అభినందించారు.

## బాసర చదువుల తల్లి సరస్వతిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి ని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అమ్మవారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం దేవస్థాన విశేషాలు కలెక్టర్‌కు వివరించారు. ఆలయ పరిసరాల్లో స్వచ్ఛత, భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తుల సౌకర్యాల కోసం మెరుగైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర తో పాటు దేవస్థాన సిబ్బంది ఈ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెండింగ్ సీఎంఆర్ బకాయిలను వెంటనే చెల్లించండి

**– రైస్ మిల్లర్ల సమీక్ష సమావేశంలో**

**– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల జారి**



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ బకాయిలను వెంటనే చెల్లించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బైంసా ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో మిల్లర్లు ప్రాసెసింగ్‌కు తీసుకున్న ధాన్యానికి సంబంధించి బకాయిలు ఇంకా చెల్లించకపోవడాన్ని గుర్తు చేశారు. రైస్ మిల్లర్ల వారీగా పెండింగ్ బకాయిలను త్వరగా చెల్లించాలన్నారు. గడువు లోపు చెల్లించని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చర్యలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకుముందు ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి రికార్డు రూమ్, సిబ్బంది విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, సివిల్ సప్లై డీఎం సుధాకర్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పక్క అరులకే ఇండ్లు కేటాయించాలి

**– ఇందిరమ్మ కమిటీ సమావేశంలో సిపిఓ జీవరత్నం**




**నిర్మల్(ఖానాపూర్) ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు ఇండ్ల నిర్మాణం పక్క అరులకే కల్పించాలని ఇందిరమ్మ కమిటీల సమావేశంలో సిపిఓ జీవరత్నం అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఇందిరమ్మ కమిటీ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ల పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం ఎంపీడీవో సునీత ఎంపీఓ రత్నాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి పంచాయి స్థాయి అధికారులతో పాటు గ్రామ కమిటీ గ్రామ పెద్దల సూచనలను పరిగణలోకి తీసుకొని మొదటి ప్రాధాన్యంగా అసలే ఇల్లు లేని వాళ్లను నిర్ధారించాలన్నారు మండల స్థాయిలో ఎలాంటి ఆక్షేపణలు ఉన్న ఎంపీడీవో సునీత ఎంపీవో రత్నాకర్ రావుల సూచనలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

**– అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**




**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల యువత కోసం చేపట్టిన నిర్మల్ జిల్లాలోని రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిడిఎం నాబార్డ్ వీరభద్రుడు, సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువు పొడిగించాలి

**– జిల్లా బీసీ సంఘాలు**

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతి యువకుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ రంగాల్లో బ్యాంకు ద్వారా రుణాల దరఖాస్తు తేదీని పొడ గించాలని నిర్మల్ జిల్లా బీసీ సంఘాలు కోరుతున్నాయి ఏప్రిల్ 14 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం తరపున కోరిన ఆ నెలలో అధిక సెలవులు రావడం వల్ల సరైన సమయంలో సంబంధిత సర్టిఫికెట్లు పొందక దరఖాస్తుదారులకు నిరాశ మిగిలింది అన్నారు అయితే ఈ నెల 24 వరకు పొడిగించినట్లు ప్రచారం జరిగిన సంబంధిత మండల శాఖ కార్యాలయాల్లో ఏప్రిల్ 14 వరకే దరఖాస్తుల స్వీకరణ ఆన్లైన్లో లాక్ చేయబడిందని పేర్కొంటున్నారు 24వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న వాళ్లు సంబంధిత మండల అధికారి మున్సిపాలిటీల్లో దరఖాస్తు కాపీలను ఇవ్వాలని పేర్కొంటున్నారు అయితే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువ వికాసం పథకంలో మరింత మంది దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి గడువు పొడిగించాలని బీసీ సంఘాలు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రిని కోరుతున్నాయి

## రోడ్డు ప్రమాదంలో ప్రధానోపాధ్యాయుడు పాపు శెట్టి శ్రీనివాసులు మృతి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) రోడ్డు ప్రమాదం లో తెల్కపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నివాహిస్తున్న శ్రీనివాసులు (61) మృతి చెందారు.ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అచ్చంపేట మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు తెలకపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు తన కారులో వెళుతున్న ఈ క్రమంలోనే వెల్దండ సమీపంలో కారు కల్వర్టును వేగంగా ఢీ కొట్టింది.ఈ ఘటనలో శ్రీనివాసులుకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు గమనించి అంబులెన్స్ లో శ్రీనివాసులును కల్వకుర్తి ఆస్పత్రికి తరలించగా ఆయన ప్రాణాలను కాపాడేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి.ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయాల్సి ఉండగా వేసవి సెలవుల కారణంగా ఈ నెల 17న పాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థుల సమక్షంలో పదవీ విరమణ కార్యక్రమాలు జరుపుకున్నారు.ప్రస్తుతం విధులకు హాజరు కావడానికి వస్తూ ప్రధానోపాధ్యాయుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో నాగర్ కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్తో పాటు పలువురు ఉపాధ్యాయులు కల్వకుర్తి ఆసుపత్రికి చేరుకుని నివాళులు అర్పించారు.మృతునికి భార్య, కూతురు ఉన్నారు.ఈ మేరకు వెల్దండ ఎస్ఐ కురుమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

– ఎమ్మెల్యే డా రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ నియోజక కవర్గం లోని బిజినపల్లి మండలం మంగనూరు గ్రామంలో %×ఖ్రా% మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే %ణతీ%. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యం కొంటున్నామని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఆదివారం నాగర్ కర్నూల్ నియోజికవర్గం లో కురిసిన అకాల వర్షంతో నేలకొరిగిన పంటలను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులందరికీ ఆదుకుంటామని పంట నష్టపోయిన రైతుల వివరాలను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు అంచన వేసి ప్రభుత్వానికి పంపించాలన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునేలా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,¯ ైతులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పొగాకును కొనుగోలు చేయాలి

– జిల్లా కలెక్టర్ రైతు సంఘం వినతి



అలంపూర్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) : అలంపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పండించిన పొగాకును పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష కు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ తో మాట్లాడుతూ జిపిఐ, అలయన్స్, ఐటిసి, వివిస్టి తదితర ప్రైవేట్ కంపెనీలు రైతులతో నేరుగా ఒప్పందం చేసుకొని ఎక్కువ మొత్తంలో పంటను సాగు చేయించి ఇప్పుడు పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర అవస్థలకు గురి చేస్తున్నారని తెలిపారు.గత నెల రోజులుగా కొనుగోలు ఆపివేయడంతో అకాల వర్షాల వల్ల పంట తడిసి నాణ్యత తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనేకమార్లుగా కంపెనీ వారిని కలిసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, యజమాన్యం స్పందించడం లేదని వివరించారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత కంపెనీ యజమాన్యంతో మాట్లాడి పొగాకు పంటను కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని, ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రేపల్లె దేవదాస్, జి.రాజు, రైతు సంఘం మండల నాయకులు బి.నర్సిములు, రైతులు గోవర్ధన్, మదిలేటి, శ్రీనివాసులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు ప్రతి గింజను కొంటాం

– ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి రైతులు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అధికారులతో చర్చించి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో తడిచిన మొక్కజొన్న ధాన్యాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకే తమ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందనిఅకాల వర్షం వల్ల రైతులకు ఇబ్బందులు కలిగాయని వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గంలో ఎక్కడ రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.విపక్షాలు విమర్శలు మాని రైతులకు అండగా నిలిచే విధంగా ఉండాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన పంటకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వం రైతుల పక్షపాతి కాబట్టే ఇచ్చిన





హామీ మేరకు సన్న వడ్ల కు 500/- రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,డైరెక్టర్లు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో మే డేను జరుపుకుందాం

– ఏఐటీయూసీ పిలుపు



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణా చారి భవన్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సోమవారం మే డే కు సంబందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.బాల్ నర్సింహా మాట్లాడుతూ జనరల్ కాన్ ఫెడరేషన్ 1895లో ఫ్రాన్స్ లో ప్రారంభమై 1905 లో ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ గా ఏర్పడి అమెరికన్ ఆఫ్ లేబర్ కార్మిక సంఘాలు ఏకమై 1945లో వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఏర్పడింది,1949లో మెటల్ వర్కర్స్ అంతర్ జాతీయ కార్మిక సంఘం ఐ,ఎల్,ఓ 1950లో ఏర్పడిందన్నారు. అమెరికా నగరం హే,మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ ప్రదర్శనలో 8 గంటల పనిదినాలకై కదం తొక్కిన కార్మికులను పోలీసు లు,పెట్టుబడిదారుల గుండాలు,జరిపిన తుపాకి కాల్పుల్లో చనిపోయిన వారి రక్తంతో తడిసి ఎగిరేసిందే మన ఎర్ర జెండా.నాటి మే ఒకటిన జరిగిన సమ్మెకు ప్రభుత్వం దిగివచ్చి 8 గంటల పని దినాన్ని అమలు చేసిన రోజే మే1. ఆ అమరవీరుల మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ భారతదేశంలో పెట్టుబడిదారుల పాలనను అంతం చేసి,ఎర్రకోటపై జెండాను ఎగరవేయటమే కార్మిక వర్గం యొక్క ముఖ్య కర్తవ్యమని ఆయన అన్నారు,75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో 11 సంవత్సరాల క్రితం బిజెపి మతతత్వ ప్రభుత్వం ఏర్పడి నేడు పెట్టుబడిదారీ విధానం కొనసాగుతున్నది.కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసి, పెట్టుబడిదారులకు,కార్పొరేట్లకు,బడా వ్యాపార వేత్తలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చింది,ఈ కోడ్ల వల్ల కార్మికుల పని గంటలను 12 గంటలకు పెంచి కార్మిక చట్టాలలో అనేక సవరణలు చేసి సమ్మెను తొలగించారు.కేంద్ర ప్రభుత్వం భారత శిక్ష్యా స్మృతి 2024 చట్టం, సెక్షన్ 111 ద్వారా కార్మికుల చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ఇచ్చిన,నిరసనలు తెలియజేసి,సమ్మె నోటీసు ఇచ్చిన కార్మికులు కార్మిక నాయకులపై బెయిల్ దొరకని శిక్షణ ద్వారా జైల్లో పెట్టే అధికారం బిజెపి ప్రభుత్వం తెచ్చిన ఆ చట్టం వల్ల కార్మికులు ఉద్యమాలను పోరాటాలను నిర్ధాక్షణంగా అణచి వేయటమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నది,బిజెపి కేంద్ర ప్రభుత్వం,కనీస వేతనాల చట్టాన్ని పేమెంట్ ఆఫ్ వేజెస్, పీఎఫ్,ఈఎస్ఐ ప్రమాద నష్ట పరిహార చట్టాన్ని నిర్వీర్యం చేసి కార్మికులకు ఏ విధమైన హక్కులు లేకుండా బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గంపై కన్నెర చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్,పబ్లిక్ సెక్టార్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి,శంకర్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,చిన్నపాగ శ్రీనివాసులు,దాంగట్ల వెంకటస్వామి,హమాలి సంఘం జిల్లా నాయకులు గొర్ల సత్యం,భవన నిర్మాణ కార్మికులు తాతయ్య, దాంగట్ల శ్రీను,పద్మ, పార్వతమ్మలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదిక..భూ భారతి చట్టం

– నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి







అలంపూర్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) : భూ భారతి చట్టం రైతులకు చుట్టంలా ఉంటూ, సమస్యల పరిష్కార వేదికగా నిలుస్తుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి తెలిపారు.సోమవారం ఆలంపూర్ లోని బి.ఆర్.ఎస ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో అలంపూర్ శాసన సభ్యులు విజయుడు,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో కలిసి ఎంపీ పాల్గొన్నారు. భూ భారతి చట్టం అందులోని అంశాలను వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. పలువురు రైతుల సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లిమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. రైతుల పక్షపాతిగా,వారి సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్య మంత్రి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు.గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు, కార్యాలయాల చుట్టు కాళ్లు అరిగేలా తిరిగారని, అధికారులు కూడా నిస్సహాలుగా ఉండి పోయారని అన్నారు.ఈ దుస్థితిని మారుస్తూ, పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు భూభారతి చట్టాన్ని ప్రారంభించామన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రతి వారం కలెక్టర్,తహసీల్దార్ సహా సంబంధిత అధికారులతో సమీక్షలు జరిపి భూ సమస్యలపరిష్కారంపై స్వయంగా పర్యవేక్షణ చేస్తానని ఎంపీ తెలిపారు. గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేశారని,వారు చేసిన భాకీలకు అసలు,వడ్డీలు కడుతూనే.. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని గుర్తు చేశారు.రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రైతు భరోసా ఇస్తున్నామని,సన్నాలకు రూ. 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు,రూ. 500 సిలిండర్ రాయితీ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు పెంపు, సమీకృత గురుకుల పాఠశాలలు, రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం,పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు,ఇలా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం రైతుల, పేదల, మహిళల,యువత కోసమే కట్టుబడి పనిచేస్తోందని,ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల భూమి వివాదాలను పరిష్కరించి, భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారందవేగవంతమవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు.భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు.తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకముందు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఆలంపూర్‌లో జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంపూర్ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు భూ భారతి చట్టంపై అవగాహన పెంపొందించుకొని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని అన్నారు. భూభారతి చట్టంపై గ్రామాలలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాసరావు, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, అలంపూర్ తహసీల్దార్ మంజుల, డిటి వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్, రైతులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాఘవేంద్రరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



గద్వాల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన పట్వారి రాఘవేంద్రరావు(96)మృతి పట్ల గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.రాఘవేంద్రరావు పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రావ్ కుమారుడు బాబురావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అలాగే దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,తాటికుంట మధుసూదన్ రెడ్డి,సీతారాం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు దామ నాగరాజు, నరేందర్, యాకోబు, నాయకి మధు, ఎంఈఓ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధుసూదన్ రావు,చంద్రశేఖర రావు, వెంకటన్న, నరసింహులు, నర్సిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకుడు బాదామి శ్రీనివాసులు, మనసాని నాగరాజు తదితరులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





నాగర్ కర్నూల్ (టౌన్ ), ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి తిమ్మాజిపేట మండలం ఆవంచ,బుద్ధసముద్రం గ్రామాలలో %ూాజూ% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని,దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు పండించిన ప్రతీ గింజనూ ప్రభుత్వం కొంటుందని,సన్నరకం వడ్లకు క్వింటాకు 500/- రూపాయలు బోనస్ ఇస్తున్నామని,రైతులు ఏమైన ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## ఆర్టీసీ మాజి డ్రైవర్ గుండెపోటుతో మృతి

భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మాజీ జెడ్పీటీసీ



అడ్డాకుల. ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి) అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ మాజీ డ్రైవర్ మాంధపురం రాజేందర్ గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సోమవారం ఉదయం రాజేందర్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, శ్రీరాములు, మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, ఎలుసరి బాలరాజు, శ్రీధర్ రెడ్డి, ఆంజనేయులు సాగర్, కృష్ణయ్య యాదవ్, రఘు, మహేష్ యాదవ్, రాజేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు జంక్ ఫుడ్ తీసుకోరాదు

– డాక్టర్ షాబాజ్ మాలిక్



నాగర్ కర్నూల్, (టౌన్ ) ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి ఆయుష్ పోషణ పక్వాడ కార్యక్రమం లో భాగంగా సోమవారం నాగర్ కర్నూలు పట్టణంలోని సంజయ్ నగర్ కాలనీ ప్రైమరీ పాఠశాలలో ఆయుష్ వైద్యులు డా.షాభాజ్ మాలిక్ విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.షాబాజ్ మాలిక్ మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్ తీసుకోరాదని దాని వల్ల ఆరోగ్య ఇబ్బందులు వస్తాయని, ఆకుకూరలు, పళ్ళు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్, ఫార్మాసిస్ట్ మురళి, కృష్ణ గౌడ్, యోగా శిక్షకులు అంజలి, రవి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య అధికారి డా, మనోహర్ ఆధ్వర్యంలో హజ్ యాత్రికుల కొరకు ప్రత్యేక వ్యాక్సినేషన్ క్యాంపు

భువనగిరి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):
హజ్ యాత్రకు వెళ్లే వారి కొరకు,భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి లో,యాదాద్రి భువనగిరి జిల్లా హజ్ కమెటీ సెక్రటరీ అహ్మద్ జమాల్ షరీఫ్ ఫారూఖి ఆధ్వర్యంలో





భువనగిరి,ప్రభుత్వ ఆసుపత్రి లో హజ్ యాత్రకు వెళ్లే వారి కొరకు,ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న యాదాద్రి జిల్లా వైద్య అధికారి డా,మనోహర్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ఒక్కరు విధిగా,వ్యాక్సినేషన్ చేయించుకోవాలని ప్రభుత్వ ఏరియా,ఆసుపత్రి లో ప్రత్యేక క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే హజ్ కమెటి సెక్రెటరీ జమాల్ షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం,ప్రత్యేకంగా హజ్ యాత్రకు,వెళ్లే,వారి కొరకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ వ్యాక్సినేషన్ క్యాంప్ ఏర్పాటుచేసి వారికి వ్యాక్సినేషన్ టీకాలను ఇవ్వడం,జరుగుతుందని హజ్ యాత్రకు వెళ్లే,ముస్లిం పురుషులు,మహిళలు తప్పకుండా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బషీర్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ సబ్ కలెక్టర్ కు వినతి

మిర్యాలగూడ, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):
నియోజకవర్గంలోని పలు సమస్యలు పరిష్కరించాలంటూ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిహెచ్పిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల




వెంకన్న మాట్లాడుతూ రాజీవ్ జీవ వికాస పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులను సద్వినియోగం చేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు. 2018 – 22 ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఇండస్ట్రీస్ కి సబ్సిడీ నితక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. దళితులపై దాడి చేసిన వారిపై జాప్యం చేయకుండా, వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మిగులు భూములను దళితులకు పంచాలని, దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. గ్రామాలలో కబ్జాలకు గురవుతున్న చెరువులను కాపాడాలని సబ్జాదారులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. యాద్గార్ పల్లి చెరువును మినీ ట్యాంక్ బండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ అందుగుల సైదులు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దీరావత్ లింగా నాయక్, వ్యవసాయ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా యాదగిరి, నెహ్రూ, సుధాకర్ లు ఉన్నారు.

## సంజీవని పెయిన్ రిలీఫ్ సెంటర్ ను సందర్శించిన సీనియర్ హకీమ్ మహమ్మద్ గౌస్

భువనగిరి,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణంలోని సంజీవని పెయిన్ రిలీఫ్ సెంటర్ ప్రజాసేవలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ కు చెందినటువంటి సీనియర్ హకీం మరియు ఎం.ఎస్ జూనియర్ కాలేజ్ మలక్ పేట లెక్చరర్ ఎండీ



గౌస్ సోమవారం రోజునసందర్శించి అభినందనలు తెలియజేశారు. సామాన్యునికి వైద్యం అందు బాటులో లేకుండా పోతున్న తరుణంలో సంజీవని పెయిన్ రిలీఫ్ సెంటర్ యజమాని ఎండీ సమీ అహ్మద్ అతి తక్కువ ఖర్చుతో ఎంతోమంది ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఒక పక్క వైద్య సేవలు అందిస్తూనే సామాజిక సేవలలో కూడా చురుకుగా ముందుంటారని కొనియా డారు. లాభాపేక్షతో కాకుండా మానవతా దృక్ప థంతో ప్రతి ఒక్కరికి వైద్య సేవలను అందించాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్ డాక్టర్ శేక్.హమీద్ పాశ, శ్రీనివాస్ చారి,హర్ష వర్ధన్ వేదాన్ష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పోరాటాలతో సమస్యలు పరిష్కారం

### మేడే ను ఘనంగా నిర్వహించాలి: నియోజకవర్గ సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):
మానవాళికి సోసలిజమే ప్రత్యామ్నాయ%శీ% అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కందుకూరి కన్వెన్షన్ లో సీపీఎం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం






నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలో ఎర్రజెండా కు ఆదరణ పెరుగుతుందని చెప్పారు. పాలకులు, రాజ్యాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఎర్రజెండా ను ఆదరిస్తూన్నారన్నారు.
భవిష్యత్తు ఎర్రజెండాదే అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏజెండా లేకుండా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. సొంత ఏజండాతో ప్రభుత్వాలు నడుపుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం మత రాజకీయం చేస్తూ ప్రజలనురెచ్చగొట్టుతున్నారన్నారు. ముస్లింల ఆస్తులను కాజేసేందుకు వక్ఫ్ బోర్డులో సవరణ చట్టం చేసారని ఆరోపిం చారు . రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యతఇస్తున్నారన్నారు. బీజేపీ పార్టీ ఏనాడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ ఐన బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయటం లేదన్నారు. ఎర్రజెండా ఒక్కటే నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. భవిష్యత్తు లో బలమైన ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మే డే ను వాడవాడన, గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని కోరారు. మేడే రోజున మిర్యాలగూడలో జరిగే మహా ప్రదర్శనకు కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లివెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, మిర్యాలగూడ మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, వన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, మండల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస్, జిల్లా నాయకులు రేమిడల పరుశు రాములు,రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించాలి

### మే డే వాల్ పోస్టర్ల విడుదల

మిర్యాలగూడ, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):
ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్ లు సోమవారం మిర్యాలగూడ సాగర్ రోడ్ లో గల లైట్ మోటార్స్ వెహికల్ కార్మికులతో కలిసి మే డే వాల్ పోస్టర్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో జరుపుకునే మేడే లో వారికి ఘనమైన నివాళులర్పించాలన్నారు. 18 గంటల పని విధానం ఉ న్నప్పుడు కార్మికుల పని పని విధానం తగ్గించాలని కార్మికులు సుదీర్ఘమైన పోరాటం చేసి,వేలాది మంది బలి దానాలతో ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించారని దాని కి నిదర్శనంగానే మే డే జరుపుకుంటు న్నామన్నారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడలు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ గ్రాటివిటీ బోనస్ పెన్షన్ చట్టాలను అమలు చేయాలని హమాలీ ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలన్నారు. 30 వేల సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని భవన నిర్మాణ కార్మికులకు మరణానికి 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా, 60 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలన్నారు. బ్యాంకులను విలీనం చేయాలని, గ్రామపంచాయతీలలో మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని సవరించి, జెడ్ పి నిధుల నుండి నేరుగా 26 వేల రూపాయల జీతం ఇవ్వాలని కోరారు. అనేక డిమాండ్ సాధించుకునేందుకు ప్రపంచంలో ఉన్నటువంటి కార్మికులందరూ ఒక తాటి పైకి వచ్చి ప్రజా పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి




ధీరావత్ లింగానాయక్, వల్లంపట్ల వెంకన్న, లైట్ మోటార్ వెహికల్స్ సంగం కోశాధికారి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ గోప జానయ్య,చోటు ఉపాధ్యక్షులు షఫీ, శ్రీనివాస్రాజు,ఎర్రబోయిన శీను, హాజీ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం శాశ్వత పరిష్కారం

### ఆధార్ లా భూధార్
### గ్రామ స్థాయి లో గ్రామ రికార్డులు నిర్వహణ
### జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్

కోదాడ టౌన్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):
భూ భారతి చట్టం–2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ రాష్ట్ర జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం, చట్టం అమలుకు తక్కువ కాలంలోనే నియమాలు రూపొదించటం, చట్టం అమలు



పర్చటానికి క్షేత్ర స్థాయి అధికారులు ఏర్పాటు, భూ సమస్యలను దరఖాస్తు చేసుకొనుటకు భూ భారతి పోర్టల్ సమస్య లను పరిష్కరించేందుకు అధికారుల అధికారాలు అనే నాలుగు మూల స్తంబాల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని ఇప్పుడు మండల స్థాయి లో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో,అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉ ఒడేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ) నియమించబోతున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని తదుపరి ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం లో భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు. భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం ఆ భూమి తమదని నిరూపించు కునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని భూ భారతి చట్టం ద్వారా 13 (బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో 2014 జూన్ 2 కి ముందు సాదా కాగితం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సం. లు సాగు చేస్తున్నా వారు ధరఖాస్తు చేసుకున్న సాధాబైనామా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తమని ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు. గతంలో కుటుంబంలో కొంతమంది మాత్రమే భూమిని పట్టా మార్పిడి చేసుకునేవారని భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికి కి,గ్రామ పంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని అలాగే పౌతి అమలు అయినా తర్వాత కూడా మార్పులకి అప్పీల్ చేసుకోవచ్చు ఈ అవకాశం ధరణి లో లేదని తెలిపారు. గ్రామ రెవిన్యూ రికార్డులు నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. విస్తీర్ణం లో మార్పులు,మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు





లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొదించారని తెలిపారు. ఆధార్ వల్లే ప్రతి ఒక్కరి భూమికి భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలి పారు. రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. ఆర్ డి ఓ సూర్యనారాయణ సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి వివరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ రైతు సంకెళ్లు విడిపించేలా భూ భారతి చట్టం ను తెలంగాణ ప్రభుత్వం రూపొందించిందని ఇక నుండి భూ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కరించుటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్లు వాజీద్ అలీ, ఎంపిడిఓ రామచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, మండలపు శేషు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర పొందాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సింగిల్ విండో చైర్మన్ నర్సిరెడ్డి

నాంపల్లి,ఏప్రిల్ ,21(ప్రజా జ్యోతి):
రైతులకు ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర పొందాలని నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సబ్ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా ప్రభుత్వం వరి ధాన్యం సేకరించి,మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యాన్ని మధ్య దళారులకు



అమ్ముకోకుండా ప్రజా ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర పొందాలన్నారు. ప్రభుత్వం కల్పించే బోనస్ పొందాలన్నారు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం సేకరిస్తుందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి దాన్యం తెచ్చే ముందు వారి పొలాల వద్దని ఆరబెట్టుకుని,తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకొని తాలు లేకుండా తీసుకురావాలన్నారు. వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్త పడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని వసతులు కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గూగులోత్ దేవా సింగ్, ఏఈఓ అనూష, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు హరీష్, నరసింహ, రాములు ,నరేష్, యాదగిరి ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం

### వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నెని కుసుమా వెంకటరత్నం బాబు

కోదాడ టౌన్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):
శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం సోమవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పట్టణ మాజీ సర్పంచ్ ఎర్నెని కుసుమ వెంకటరత్నం బాబు నివాసంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే






స్వామివారికి అభిషేకాలు జరిపి తీరొక్క పూలతో విశేష అలంకరణ, సహస్రనామాలు, అర్చనలు, కైంకర్యాలు, చక్ర స్నానం, గోపూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు వేద పండితులు పెద్దింటి అరుణ్ కుమార్ ఆచార్యులు శిష్య బృందం చే పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తుల మధ్య కనుల పండువగ నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహ సహిత సుదర్శన హోమాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎర్నెని వెంకటరత్నం బాబు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నెని కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## రాజపేట తహశీల్దార్ , ఎంపిడివో ఆఫీసులలో ఆవరణ లో వయోవృద్ధుల పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ

రాజాపేట, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):
తెలంగాణా ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాజాపేట శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ , మరియు ఎంపిడివో కార్యాలయాల ఆవరణలో సిబ్బంది వారి ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ%శీ% చట్టం 2007 నియమావలి, 2011 ముఖ్యంశముల సంబందించిన ఫ్లెక్సీ, పోస్టర్, కరపత్రా లను ఆవిష్కరించారు. పోస్టర్లు అతికించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్లర్ రాపోలు రామచంద్రా రెడ్డి, మండల శాఖ అధ్య క్షులు బల్ల దామోదర్, ఉపాధ్యక్షుడు మిట్ట అంజయ్య,కార్యదర్శి బిర్రు సుధర్షన్, ఉపాధ్యక్షులు మిట్ట అంజయ్య, డాక్టర్ బోగ జ్ఞానేందర్, కార్యదర్శి రాములు, కార్యవర్గ సభ్యులు సందిల దామోదర్, అంకతి సుదర్శన్, నర్సయ్య, వెంకటేశం, చిన్నం చంద్రశేఖర్, వీర స్వామి, రేణికుంట గ్రామ బాద్యులు బూరుగు మహేందర్ రెడ్డి, నె మిల బాద్యులు ధర్మ గోవ ర్ధన్ రెడ్డి, ఎక్కలదేవి లక్ష్మయ్య, పాల్గొన్నారు.



## బేస్ బాల్ నేషనల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ ముచ్కూర్ విద్యార్థిని ఎంపిక



**తేదీ :21/4/2025 ప్రజా జ్యోతి బాల్కొండ ఆర్ సి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోముచ్కూర్ గ్రామంలో బేస్ బాల్ క్రీడలో జడ్పీహెచ్ఎస్ ముచ్కూర్ విద్యార్థిని" కరోల్ల హారిక" జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం సుజాత తెలిపారు. గత సంవత్సరము నవంబర్ 16 నుండి 18 వరకు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ జిల్లాలో 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్ 17 బేస్ బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేసిన కర్రోళ్ల హారిక ఈనెల 22 నుండి 26 వరకు చిత్ర చాలు స్టేడియం మోడల్ టౌన్ న్యూఢిల్లీ లో జరిగే 68వ జాతీయ పోటీలలో పాల్గొంటున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరే రమేష్ , గడ్డి రమేష్ , ఉపాధ్యాయ బృందం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి అంతం గంగ గౌడ్, కోడిగెల గణేష్, కర్రోళ్ల గంగారెడ్డి, గణేష్, జాతీయ స్థాయి క్రీడాకారుడికి ఆర్థిక సహాయము అందించి అభినందించారు. జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని అభినందించారు.

# బీజేపీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ

### – నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బీజేపీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే పార్టీ అని హిందువులను వంచించే పార్టీ కాంగ్రెస్ అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. సోమవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ సామాన్య ముస్లిం ల కోసమే వక్ఫ్ చట్టం, ఇది ఓవైసీ కోసం కాదని అన్నారు. మహమ్మద్ ఘోరీ సమయంలోనే ఈ ప్రక్రియ మొదలయ్యిందని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు పేదలకు విద్యా వైద్యం కోసం వెచ్చించాలని చట్టం చెబుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో వక్ఫ్ బోర్డుకు ఓట్ల కోసం న్యాయపరమైన హక్కులు ఇచ్చారు అని ఆరోపించారు. దీంతో అనేక అక్రమాలు జరిగాయనీ వక్ఫ్ చట్టం ఏ రకంగా అన్యాయమో ముస్లిం లీడర్లు చెప్పాలి అని ఎంపీ కోరారు. వక్ఫ్ చట్టాన్ని 1995లో పివి నర్సింహా రావు,సోనియా గాంధీ లు భయంకరంగా మార్చారు అన్నారు. రైతులు సాగు భూములను వక్ఫ్ కిందకు మార్చారు దానివలన రైతుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముస్లింలలోని అన్ని వర్గాల ప్రయోజనాల కోసమే చట్ట సవరణ జరిగిందని దానిని ముస్లింలు కూడా హర్షిస్తున్నారన్నారు. వక్ఫ్ వ్యతిరేక ర్యాలీ లకు అనుమతులు ఎలా ఇస్తారు అని జిల్లా అధికార యంత్రం గాని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,మహిళా మోర్చా నాయకురాలు స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలి

### – అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి విక్టర్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21.** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించే వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. సోమవారం ప్రజావాణి లో (108)అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పై విచారణ త్వరగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం జారీచేసిన కొత్త వెర్షన్ లో చేపట్టాలని తెలిపారు. సబ్ కలెక్టర్, ఆర్డీఓ లు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనిగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగాయని, అయ్యా కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. కొన్ని కేంద్రాల్లో ధాన్యం ఉన్నప్పటికీ కొనుగోళ్లు జరగడం లేదని అధికారుల దృష్టికి వచ్చిందని తెలిపారు. కొన్ని మండలాల్లో రెండుపడక గదుల ఇళ్ల కేటాయింపునకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. తహసీల్దార్లు ఆన్లైన్ లో ధరణీ ఫైల్స్ ఫార్వర్డ్ చేస్తున్నారనీ, మాన్యువల్ ఫైల్స్ పంపించడం లేదని అన్నారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, ఆర్డీఓ వీణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ గో బ్యాక్

### – సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాలు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ గో బ్యాక్ పేరుతో సోమవారం దేశవ్యాప్త నిరసనలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘాలు పిలుపు మేరకు దానిలో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జిల్లా కన్వీనర్ మోతీరామ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా మోతీరామ్ నాయక్ తో పాటు కో కన్వీనర్స్ జబ్బర్ నాయక్, ప్రకాష్ నాయక్, నరసన్న లు పాల్గొని మాట్లాడుతూ సోమవారం వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ మన దేశానికి వచ్చి వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాడు, ముఖ్యంగా మనం పండించే ప్రతి పంటపై సుంకం విధించాలని ఎగుమతి దిగుమతి శుంకాలను పెంచడం కోసం, వాటితోపాటు మన దేశ పంటపై సర్వాది హక్కు అమెరికా కలగలించుకొని మన వ్యవసాయాన్ని మన దేశాన్ని దెబ్బతీయాలని ఒప్పందం కుదుర్చు కుంటు న్నారన్నారు. దేశంలో అనేక దేశాలు సుంకాలపై ఎదురు తిరిగినాయి కానీ మన దేశ ప్రధాని మోడీ మాత్రం తనకు స్నేహంగా ఉంటూ మన దేశం సర్వసంపదని అమెరికాని అంటగట్టాలని చూస్తున్నారు దానికి దేశ ప్రజలు పౌరులు గుర్తించి పోరాటంలోకి రావాలని, రైతులు, ప్రజలు ఎదురు తిరిగి పోరాడాలని పిలుపునిచ్చారు. ఇదే ఒప్పందం కనుక జరిగితే సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్త పోరాటం సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నాయక్, మల్లేష్, చంద్రకళ, నర్సమ్మ, వసంతరావు, నర్సింలు, భూమయ్య, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం: ఏఎంసీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి





**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి ఏప్రిల్ 21** బిచ్కుంద మండల కేంద్రంలో జొన్న కొనుగోలు కేంద్రాలను సోమవారం బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ నల్చర్ బాలు ప్రారంభించారు. ఏఎంసి చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే జొన్న విక్రయించాలని కోరారు. క్వింటాలుకు ప్రభుత్వ మద్దతు ధర రూ.3,371 ఉందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు..రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని తెలిపారు.. అనంతరం ఏఎంసీ చైర్మన్ ను సొసైటీ చైర్మన్ నల్చర్ బాలు(శ్రీ హరి) ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి సొసైటీ చైర్మన్ నల్చర్ బాలు (శ్రీ హరి) సొసైటీ వైస్ చైర్మన్ యాదరావ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు లేనిదే రాజ్యం లేదు: అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గిరిరాజ్ కళాశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ రైతు మహోత్సవంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,ఉత్తమ్ కుమార్,తుమ్మల నాగేశ్వరావు తో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కావాల్సిన పరికరాలు,ఉత్పత్తులు,సీడ్, ఫర్టిలైజర్ స్టాల్స్,వ్యవసాయ,ఉద్యానవన శాఖలతోపాటు సెరికల్చర్,ఆయిల్ ఫెడ్ ,అనుబంధ శాఖల స్టాల్స్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు రైతులకు నూతన సాంకేతిక విధానాలతో , సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు రైతు మహోత్సవం నిర్వహించడం అభినందనీయమన్నారు. రైతు లేనిదే దేశం లేదని అలాంటి రైతన్నల పట్ల చిన్నచూపు చూడొద్దని అన్నారు. అకాల వర్షల కారణంగా పంట నష్టపోయిన రైతులకు కేంద్రం పసల్ బీమా యోజన కింద ఇస్తున్న నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేయాలనీ సూచించారు. రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయాలనీ అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 500 బోనస్ అన్ని పంటలకు వర్తింప చేయాలని సూచించారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 12 వేలు సకాలంలో అందించే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు .

### ప్రైవేట్ ఇంటర్ కాలేజీల

## దుర్మార్గాలను అరికట్టాలని డిఐఈవోకు వినతి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లాలో ప్రైవేట్ ఇంటర్ కాలేజిల దుర్మార్గాలను అరికట్టాలని కోరుతూ టీజీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాలు రాకముందే కొన్ని ప్రైవేట్ ఇంటర్ కాలేజీలు ముందుగానే అడ్మిషన్లు ప్రారంభించి,వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయన్నారు. దీంతో విద్యార్థులు విశ్రాంతి కోల్పోయి,ఒత్తిడితో చదువుపై మనస్సు నిలుపలేని స్థితికి చేరుతున్నారు. అడ్మిషన్ పేరుతో తల్లిదండ్రులపై అధిక మొత్తంలో ఫీజులు వేసి,గవర్నమెంట్ వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసేమని తదుపరి కాలేజీ మారే అవకాశాన్ని కోల్పోయేలా చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఈ చర్యలు విద్యా రంగాన్ని వ్యాపారంగా మలుచే దురుద్దేశంతో కొనసాగుతున్నాయన్నారు. వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అడ్వాన్స్ ఫీజులు వసూలు చేసే కళాశాలలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డి ఐ ఈ ఓ సానుకూలంగా స్పందించి నోటీస్ లు అందించి తలిదండ్రులు మోసపోకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమం లో నిఖిల్, వినయ్, దేవేందర్ తదుతరులు పాల్గొన్నారు.

### మురికి కాలువ కు అడ్డంగా అక్రమంగా నిర్మించిన

## గోడను తొలగించాలని కలెక్టర్కు ప్రజావాణిలో వినతి

### – మురికి కాలువ స్థలాన్ని కబ్జా చేసిన బిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21.** కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామ గ్రామంలో మురికి కాలువ స్థలాన్ని బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు తో పాటు కుమ్మరి శ్రీనివాస్ అనే వ్యక్తులు కబ్జా చేయడమే కాకుండా అట్టి స్థలంలో అక్రమంగా గ్రామపంచాయతీ పరిమిషన్ లేకుండా మురికి కాల్వకు అడ్డుగా ప్రహరీ గోడ నిర్మించరని డాకూరి మోహన్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డాకూరి మోహన్ మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి అన్నమయ్య సుమారు 50, 60 సంవత్సరాల క్రితం నిర్మించిన ( ఇంటి నెంబర్ 4-73 ) వంటి వెనకాల తన మురికినీరు వెళ్లడానికి గజం వెడల్పు 65 గజాల పొడవుతో అదే గ్రామానికి చెందిన మద్దూరి కృష్ణారెడ్డి వద్ద 25 సంవత్సరాల భూమిని కొనుగోలు చేశారన్నారు. ఈ ఇద్దరు కూడా అక్రమంగా నా మురికి అడ్డుగా గోడ నిర్మించడంతో ఇంటిలో వర్షం నీటితో పాటు మురికి నీరు నిలువ ఉండి తన ఇల్లు ఆ నీటితో తడిసి కూలిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీనివాస్ భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజులు అట్టి మురికి కాలువ స్థలాన్ని కబ్జా చేసి గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా అక్రమంగా కూడా నిర్మించడంతో తన ఇంటిలో నీరు నిలిచి ఇల్లు కూలిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికార బలంతో భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు తనను బెదిరింపులకు గురి చేస్తూ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కాబట్టి ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మోహన్ పత్రిక ముఖంగా అధికారులను కోరాడు. గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మించిన గోడను తొలగించి తన ఇంటికి రక్షణ కల్పించడంతోపాటు అక్రమలకు పాల్పడుతున్న భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, కుమ్మరి శ్రీనివాసులపై తగిన చర్యలు తీసుకోవాలని అవినీతి పత్రంలో కోరడం జరిగిందన్నారు.

### వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన రైతు మహోత్సవ

## కార్యక్రమంలో హాజరైన వ్యవసాయ సలహాదారు పోచారం

### – ఆగ్రో చైర్మన్ కాసుల








**బాన్సువాడ టౌన్ 21.** నిజామాబాద్ జిల్లా కేంద్రం గిరిరాజ్ కళాశాల మైదానంలో వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన రైతు మహోత్సవానికి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , భారీ నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %ౌ మీాజ% మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి , నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి , నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ కార్పోరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ చేసిన పూర్వం విద్యార్థులు




**తేదీ21/4/2025 ప్రజా జ్యోతి బాల్కొండ ఆర్ సి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో బడా భీంగల్ ఉన్నత పాఠశాలలో బడా భీంగల్ %ూాజ% 2012-13 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు 20 జతల క్రీడా దుస్తులు బహుకరించడం జరిగింది వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ స్వామి ,పిడి భూపతి ఉపాధ్యాయులు, శ్రీధర్ సార్, శ్రీనివాస్ సార్, విజయ్ కుమార్ సార్, ఊసరనై మేడం శ్రీనివాస్ సార్ గ్రామస్తులు అభనాందించారు

## ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**తేదీ:21/4/2025 ప్రజా జ్యోతి బాల్కొండ ఆర్సి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రానికి చెందిన నస్రీన్ బేగం %ఔ/శీ% అహ్మద్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హార్ట్ బైపాస్ సర్జరీ అవసరమై నిమ్స్ హాస్పిటల్ లో చేరడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వారికి చికిత్స కొరకు 2,25,000 రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు హైదరాబాద్ లోని నివాసంలో బాధితురాలు కుటుంబానికి ఎల్ ఓ సి కాపీ అందజేశారు ఈ కార్యక్రమంలోమోయి జ్ తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామ

### కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పీసు గున్వీర్ రెడ్డి



**తేదీ: 21 /4/2025 ప్రజా జ్యోతి బాల్కొండ ఆర్సి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో కుప్కల్ గ్రామానికి చెందిన గున్వీర్ రెడ్డి
కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పీసు గున్వీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి రాజీనామ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన జారీ చేశారు. భీంగల్ మండలం కుప్కల్ గ్రామానికి చెందిన పీసు గున్వీర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ కి తన వ్యక్తి గత కారణంతో రాజీనామ చేస్తున్నట్టు ప్రకటించారు.

### రైతు మహోత్సవ సభను సందర్శించిన

## కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 21.** నిజామాబాదులో సోమవారం ప్రారంభమైన రైతు మహోత్సవ సభను కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు ఆదివారం రోజు సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకోటి యమునకు ప్రభుత్వ సబ్సిడీపై పవర్ విడర్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పవర్ విడర్ అసలు ధర 63000 కాగా, రైతు వాటా 33000, గవర్నమెంట్ సబ్సిడీ 30000 రూపాయలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హిమ వర్షా అగ్రికల్చర్ కామారెడ్డి ద్వారా ఆ పవర్ విడర్ ను అందించడం జరిగిందనీ పేర్కొన్నారు.

### మహిళను కాపాడిన

## పోలీసులకు ఎస్పీ రివార్డు అందించారు




**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి ఏప్రిల్ 21** పిట్లం గ్రామానికి చెందిన ఒక మహిళా కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనోవేదనకు లోనై, గ్రామ శివాలయం సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేయగా విధి నిర్వహణలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అ మహిళ ప్రాణాలు కాపాడిన పిట్లం పోలీసు సిబ్బంది రవిచంద్ర గౌడ్, మారుతిను కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారి ధైర్యసాహసాలను మెచ్చుకుంటూ.. వారికి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. ప్రజల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అత్యుత్తమ సేవలు అందించిన సిబ్బందిని ఎల్లప్పుడూ గుర్తిస్తామని తెలిపారు.

## జగదేవపూర్ లో గాలివాన బీభత్సం

జగదేవపూర్: ఏప్రిల్21(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండలంలోని సోమవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులతో కూడిన వర్షం వడగండ్లు పడడంతో పలు గ్రామాల్లో వరి పంటకు







నష్టం వాటిల్లింది. అలాగే జగదేవపూర్, తిమ్మాపూర్, దౌలాపూర్ తదితర గ్రామాల్లో మామిడి తోటలో మామిడికాయలు నేలరాలాయి. జగదేవపూర్ లో హెూల్ సెల్ చెప్పుల దుకాణం కుప్పకూలి లక్ష వరకు నష్టం జరిగిందని నిర్వహకులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మార్కెట్ యార్డ్ లో చెట్లు నేలకొరిగాయి. దౌలాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గుడిసె కవర్ లేచిపోవడంతో వస్తువులు చిందరవందరంగా మారాయి. జగదేవపూర్ గొల్లపల్లి, దౌలాపూర్, మునిగడప, వట్టిపల్లి, లింగారెడ్డి పల్లి, బీజీ వెంకటాపూర్ తదితర గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. గాలివానకు పంట నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గంటపాటు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలిగింది.

## తిగుల్ లో పశువులకు గాలికుంటు టీకాలు

జగదేవపూర్: ఏప్రిల్21(ప్రజాజ్యోతి):
జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో సోమవారం పశువైద్యాధికారి శ్వేత



ఆధ్వర్యంలో గాలికుంటు శిబిరాన్ని నిర్వహించారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. రైతులు తప్పకుండా పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. తెల్ల, నల్ల పశు వులకు వ్యాధి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మౌనిక, హరిప్రసాద్, గోపాల మిత్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు ఉవ్వెత్తున కదిలిరండి



జగదేవపూర్: ఏప్రిల్21(ప్రజాజ్యోతి)
టిఆర్ఎస్ ఏర్పాటు 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓరుగల్లు జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ఉవ్వెత్తున కదిలి రావాలని వట్టిపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ లక్ష్యంతో ఏర్పడి ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ సాధించిన ఘనత కెసిఆర్ కే దక్కిందని చెప్పారు. బిఆర్ఎస్ స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభకు జిల్లాలోని నలుమూలల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు ఉద్యమకారులు మేధావులు కళాకారులు బిఆర్ఎస్ అభిమానులు కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కేసీఆర్ నాయకత్వం మరోసారి రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారని తెలిపారు.

## విద్యార్థులు ధైర్యంగా ఉండాలి

అల్లాదుర్గం ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)
అల్లాదుర్గం.. విద్యార్థులు పరీక్ష ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చిన, ఫెయిల్ అయిన ధైర్యంగా ముందుకు సాగాలని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం సూచించారు. సందర్భంగా మాట్లాడుతూ జీవితంలో గెలుపు, ఓటమి సహజమని మనం ధైర్యంతో ఉండడం అలవర్చుకోవాలని, జ్ఞానాన్ని ఓర్పును .. పెంచుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. పదవ తరగతి ఇంటర్ ఫెయిల్ అయిన వాళ్ళ ఎంతోమంది దృఢ సంకల్పంతో చదువులో రాణించి ఐఎఎస్, ఐపీఎస్ తో పాటు ఉన్నత ఉద్యోగాలు సాధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. పడి లేచిన కెరటాన్ని ఆదర్శంగా తీసుకుని మళ్లీ ప్రయత్నించడం నేర్చుకోవాలని కోరారు. విద్యార్థులు బాధపడకుండా పనికిరాని ఆలోచనలు చేయకుండా ధైర్యంగా ఉండాలని, ఇంకా బాగా చదివి మళ్లీ పరీక్షలు రాసి విజయం సాధించాలని కోరారు.



# కాంగ్రెస్ కండ్లు బైర్లు కమ్మేలా రజతోత్సవ సభ..!

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు దచారం కనకయ్య

జగదేవ పూర్ : ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ కండ్లు బైర్లు కమ్మేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించబోతున్నట్లు జగదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొండ పోచమ్మ మాజీ డైరెక్టర్ దాచరం కనకయ్య తెలిపారు, సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఒకే వేదికపై లక్షలాది మంది జై తెలంగాణ అని నినదిస్తే అధికార పక్షానికి దడ పుట్టాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను సాధించి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ పాలనలో విఫలమైందని ఆరోపించారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ప్రభుత్వాన్ని తిడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ను కాదని రేవంత్రెడ్డిని నమ్మి మోస పోయామని కంటతడి పెడుతున్నట్టు చెప్పారు.ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు.రజతోత్సవ సభ కోసం వాల్ రైటింగ్ చేయిస్తే కాంగ్రెస్ నాయకులు వాటిని తుడిచివేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 26న నిర్వహించే జాబ్ మేళాను కావాలనే 27వ తేదీకి



మార్చి పోలీసు అధికారులతో ప్రచారం నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. చిత్తశుద్ధి ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి గానీ ఇలాంటి దిక్కుమాలిన పనులేంటని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో హక్కులు సాధించుకో వాలని, లక్షలాదిగా రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

#### పింఛన్ పెంచలే.. కొత్తది ఇవ్వలే..!

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రెండు వేల పింఛన్ను నాలుగు వేలు చేస్తాం. దివ్యాంగుల పింఛను ఆరు వేలు చేస్తాం..' అంటూ ఆర్భాటంగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి ఏడాది దాటినా పింఛన్ల పెంపు ఊసెత్తడం లేదు.

#### లబ్ధిదారులకు రూ.30 వేల బాకీ

కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు ప్రతినెలా రూ.4 వేల చొప్పున ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లెక్కన సుమారు నెలకు రూ.900 కోట్ల చొప్పున ఇవ్వాల్సి ఉన్నది. 16 నెలలకు గానూ రూ.14,400 కోట్లు బాకీ పడింది. గతేడాది జనవరి, ఆగస్టు నెలల పింఛన్లను ఎగ్గొట్టింది. ఈ లెక్కన ఒక్కో లబ్ధిదారుడికి రూ.30 వేల చొప్పున మొత్తంగా సుమారు రూ.13,000 కోట్లకు పైగా బాకీ ఉన్నది. కేసీఆర్ పాలనలో ఠంచన్గా నిస్సహాయులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే 2014 నవంబర్లో ఆసరా పథకాన్ని ప్రారంభించింది. మొదటి విడత నెలకు రూ.వెయ్యి చొప్పున అందజేసింది. 2015 మార్చిలో బీడీ కార్మికులు, 2017 ఏప్రిల్లో ఒంటరి మహిళలు, 2018 ఏప్రిల్లో ఫైలేరియా బాధితులు, 2022 ఆగస్టు నుంచి డయాలసిస్ పేషెంట్లను, 2023 జూలైలో టేకేదార్లను ఈ స్కీంలో చేర్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసరా పింఛన్లను రూ.2016కు పెంచింది. పదేండ్లలో నిరాటంకంగా ఆర్థిక చేయూతనందించింది. కరోనా కష్టకాలంలోనూ నిలిపివేయకుండా భరోసానిచ్చి ఆసరా లబ్ధిదారుల కడుపు నింపిన ఘనత కేసీఆర్ అని కొనియాడారు.

## మహీంద్రాలో రాబోయే ఎన్నికల్లో సిఐటియు ను గెలిపించండి

### మంచి వేతన ఒప్పందం,ఉద్యోగ భద్రత, సమస్యల పరిష్కారానికి సిఐటియును బలపరచండి
### మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, మహీంద్రా %డ% మహీంద్రా యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు**

జహీరాబాద్, ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )
మహింద్ర %డ% మహీంద్రాలో రాబోయే ఎన్నికల్లో సిఐటియు ను చుక్క గుర్తు పై ఓటు వేసి పెద్ద మెజారిటీతో కార్మిక సమస్యల పరిష్కారానికి మంచి వేతన ఒప్పందం కోసం మంచి భవిష్యత్తు కోసం సిఐటియును గెలిపించాలని నిరంతరం పోరాడుతున్న పడుతుందని అందుకు కార్మికులందరూ ఐక్యంగా సిఐటియును గెలిపించాలని రాబోయే వేతన ఒప్పందంలో కూడా సిఐటియు ఆధ్వర్యంలో జరిగితే మంచి వేతన ఒప్పందం సాధించడానికి అవకాశం ఉంటుందని కార్మికులు ఆలో చించాలని పిలుపు నిచ్చారు. అదే విధంగా కార్మిక హక్కులకు ఉపయోగపడే






సంఘాన్ని కార్మికులు ఆదరించాలని, కార్మికచట్టా లను రద్దు చేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లకు కువ్యతిరేకంగా మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, మహేంద్ర యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు.
సోమవారం మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమలో జరిగిన సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేంద్ర పరిశ్రమలో మంచి వేతనం ఒప్పందాలు కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన ఘనత సిఐటియు కే ఉందని ఉ ద్యోగ భద్రత కార్మికుల రక్షణకు సిఐటియు నిరంతరం పాటు గుండెకాయ లాంటి కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను కూడా జయప్రదం చేయాలని కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడితేనే హక్కులు కాపాడబడతాయని లేదంటే కార్మికులను కేంద్ర ప్రభుత్వం నట్టేట ముంచుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్, యూనియన్ నాయకులు నరేష్ ఉమా మహేశ్వరరావు, కిరణ్, బాలరాజు మసి సతీష్, తదితరులు ఉన్నారు.

## భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం

### తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి
### రైతుకు అండగా ఉండేందుకు భూ భారతి చట్టం తీసుకువచ్చాం

జహీరాబాద్ ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )
జహీరాబాద్ పట్టణంలో గల ఎస్.వి.కన్వెన్షన్ లో జరిగిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం - 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ మాధూరి, అధికారులతో నిర్వహించిన చేస్తుందని తెలిపారు.
భూ భారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని అని,ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారిని త్వరలో నియ మిస్తామని తెలిపారు.రైతు భూముల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూ భారతి చట్టాన్ని తీసుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి






కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి సందేశాన్ని చదివి వినిపించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సు కు హాజరైన రైతులకు భూ భారతి చట్టం %-% విధి విధానాలు వివరించారు.ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని,భూ సంబంధిత వివాదాలు త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థ వంతంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టం పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి జహీరాబాద్ నియోజకవర్గం ప్రజల తరపున ధన్య వాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తా మని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.రాంరెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, జహీరాబాద్ మండల ఎమ్మార్వో, ఎంపిడివో, డివిజన్ అగ్రికల్చర్ అధికారి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ జగన్మోహన్, మాజీ యం.పి.టి.సి నాగి శెట్టి, జుబేర్ పటేల్, యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, బి. మల్లికార్జున్, జహీరాబాద్ మండల మాజీ యం.పి.టి.సిలు, మాజీ సర్పంచ్ లు, ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు మరియు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కార్లు డి ముగ్గురు మృతి ఆరుగురికి తీవ్ర గాయాలు

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 21
రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ముగ్గురు మృతి చెంది ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన కౌడిపల్లి మండల



పరిధిలోని వెంకట్రావు పేట గేటు సమీపాన మెదక్ నర్సాపూర్ ప్రధాన రహదారి రోడ్డుపై ఆదివారం అర్ధరాత్రి తర్వాత చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే హైదరాబాద్ షాపూర్ నగర్ వాస్తవ్యులు పిల్లలతో సహా తొమ్మిది మంది కారులో ప్రయాణిస్తూ మెదక్ వైపు వెళ్తుండగా రైలాపూర్ గ్రామానికి చెందిన హరీష్ రెడ్డి రైలాపూర్ నుండి నర్సాపూర్ వైపు వెళుతుండగా వెంకట్రావు పేట గేటు సమీపన అతివేగంతో రెండు కార్లు ఢీకొన్నాయి ఈ ఘటనలో షాపూర్ నగర్ కు చెందిన మహమ్మద్ అలీ 45 అజీమా బేగం 40 మహమ్మద్ గౌస్ ఒక్క సంవత్సరం మృతి చెందారు మిగిలిన ఆరుగురు సహనా బేగం ఇరాన్ షాహిష్ హాలీమ మహమ్మద్ నీలాఫర్ జూనెర కు తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి సిఐ జాన్ రెడ్డి ఎస్సై రంజిత్ రెడ్డి సందర్శించారు



## వరంగల్ 27న జరిగే కెసిఆర్ సభను విజయవంతం చేయాలి...

**- మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి**

మనోహరాబాద్, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి )
మండలంలో బి ఆర్ ఎస్ సన్నాహక సభ ఏర్పాటు చేశారు. వరంగల్ లో జరిగే కెసిఆర్ సభ విజయవంతం చేయాలని భారీ ఎత్తున ప్రజల సమీకరణ కోసం సోమవారం, ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ప్రజా సమీకరణ ఏర్పాట్లు ఎట్లా నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. మాజీ ఎఫ్ డి సి చైర్మన్



ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాట్లాడుతూ 27న వరంగల జరిగే మహాసభను భారీ ఎత్తున ప్రజలు సభకు బయలుదేరి వరంగల్ ఎలుకకుర్తి లో జరిగే సభ అయిపోయేంతవరకు వేచి ఉండి కెసిఆర్ సభను విజయవంతం చేయాలని ప్రతి గ్రామం నుంచి 50 నుంచి 60 మంది ప్రజలు బయలుదేరి రావాలని డి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు సీనియర్ నాయకులు శేఖర్ బాబు, పురం రవి, మాజీ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, రావెల్లి నరసింహులు, మహబూబ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన వివిధ పార్టీ నాయకులు...

మనోహరాబాద్, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి)
మండలంలో బి ఆర్ ఎస్ పార్టీలోకి పలు గ్రామాల నుంచి సోమవారం, బిజెపి కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. సుమారు 30 మంది వరకు పార్టీలో చేరగా మాజీ ఎఫ్ డి సి చైర్మన్ నాయకులు పురం రవి





పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వరంగల్లో జరగబోయే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని వారికి సూచించారు. పార్టీలో చేరిన వారు పార్టీకి అహర్నిశలు కష్టపడి పని చేస్తామని తెలిపారు.

### గురు పీఠంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రత్యేక పూజలు

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గురు పీఠంలో రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి.శివకుమార్ గౌడ్ సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు,హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ శ్రీ గురు పీఠంలో సాయిబాబా దత్తాత్రేయ దేవాలయాలను కోట్లాది రూపాయలు తన సొంత డబ్బులు వెచ్చించి నిర్మిస్తున్న విషయం అందరికీ తెలిసిందే,ఈ దేవాలయాల్లో ప్రతిష్టించే సాయిబాబా దత్తాత్రేయ స్వామి ఐదుగురు గురువుల విగ్రహాలు రెండు రోజుల్లో గూడూరు గ్రామానికి రానున్నాయి,ఈ విగ్రహాలను గురువారం నాడు శివ్వంపేట గూడూరు గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శివకుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు,అనంతరం శ్రీ గురు పీఠం కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.శ్రీ గురు పీఠం దేవాలయాల్లో విగ్రహాలను మే నెలలో ప్రతిష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాజ్యం బిక్షపతి యాదవ్,నోముల హనుమంతు గుప్తా,జంగం వెంకటేష్,బల్కంపేట భాస్కర్,కొంతానపల్లి సత్యనారాయణ గౌడ్,జర్నలిస్టులు ఇసు గారి మల్లేష్,పల్లె వీరేష్,పోల్దాస్ వెంకటస్వామి,ప్రకాష్,మహేష్ గౌడ్,తదితరులు ఉన్నారు.



## భారీ వాహనాలు రాకుండా సెక్యూరిటీ

ధర్మపురి(ఏప్రిల్ 21)ప్రజా జ్యోతి : జగిత్యాల జిల్లా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కి చాలామంది భక్తులు కార్లు,జీపులలో వస్తుంటారు వారి యొక్క వాహనాలను గుడి ముందుకి తీసుకువస్తుంటారు.నంది నుండి గుడి వరకు,గుడి నుండి బ్రాహ్మణ సంఘం వరకు,గుడి నుండి వైశ్య సత్రం వరకు వాహనాలు నిండి భక్తులకు,ధర్మపురి పట్టణ ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బందికరంగా ఉన్నందువలన ప్రభుత్వ విప్పు-ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ ప్రక్షాన గుడి ముందు వాహనాల ఇబ్బంది విషయంను తీసుకు వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ధర్మపురి మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించినారు.కమిషనర్ వెంటనే నంది కూడలి వద్ద, వైశ్య సత్రం వద్ద, బ్రాహ్మణ సంఘం వద్ద పైపులు ఏర్పాటు చేసి వాహనాలు లోనికి రాకుండా మూడు దిక్కుల మనుషులను ఏర్పాటు చేయడమైనది.మధ్యలో ఒక పైపు తీసి పెట్టే విధంగా అమర్చినారు.ఎవరైనా విఐపిస్ కానీ ఓల్డ్ ఏజ్ వారు గానీ వికలాంగులు గాని కార్లలో వచ్చినప్పుడు వారిని నేరుగా గుడి వద్దకు అక్కడ ఉన్న సెక్యూరిటీ వారు గుడి వద్దకు పంపిస్తారు.మరి ముఖ్యంగా ధర్మపురి గ్రామానికి చెందిన వారి వాహనాలను ఇండ్ల వద్దకు వెళ్లడానికి అనుమతిస్తారు. ఇంకా ఇంటి అవసరాలకు సంబంధించి ట్రాక్టర్లు కానీ ఇతర వాహనాలను కూడా ఇబ్బంది లేకుండా పంపిస్తారు.వైశ్య సత్రం, బ్రాహ్మణ సంఘం వద్ద ఉదయం 6గం. ల నుండి మధ్యాహ్నం రెండు వరకు సెక్యూరిటీ ఉంటుంది. నంది వద్ద ఉదయం 6గం. ల నుండి సాయంత్రం ఏడు వరకు సెక్యూరిటీ ఉంటుంది. ఈ యొక్క సెక్యూరిటీ వారు, పార్కింగ్ వారు ధర్మపురికి వచ్చే భక్తుల వాహనాలను బ్రాహ్మణ సంఘం వద్ద నుండి నైట్ కాలేజీ వరకు ఉన్న పార్కింగ్ స్థలంలో పెట్టుకో మని సూచించి అక్కడికి పంపిస్తారు.ఈ యొక్క విషయంలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి,మున్సిపల్ కమిషనర్ కి,సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ కి,మున్సిపల్ సిబ్బంది అందరికీ ట్రస్ట్ బోర్డ్ పక్షాన ఈవో పక్షాన వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని దేవాలయం ఈవో సంకటాల శ్రీనివాస్,లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం చైర్మన్ జక్కు రవీందర్, పాలకమండలి తెలియజేశారు.

## టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన తాటిపెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు

జగిత్యాల రూరల్, ఏప్రిల్21, ప్రజజ్యోతి

జగిత్యాల జిల్లాలోని రూరల్ మండలం లోని తాటిపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్



విద్యార్థులు ఏప్రిల్ 19 న జరిగిన మండల్ లెవెల్ టాలెంట్ టెస్ట్, జిల్లా లెవెల్ లో జరిగిన క్విజ్ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచారు ఈ పోటీలలో జగిత్యాల జిల్లాలోని 20 మండలలకు చెందిన60 మంది పిల్లలను 10 గ్రూపులుగా విభజించి నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన 3 గ్రూప్ లలో తాటిపెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ముగ్గురు విద్యార్థులు పి.లాస్య 8వ తరగతి, పి నరసింహ, ఏ స్రవంత్ కుమార్ 9వ తరగతి ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలిచారు ప్రతిభను కనబరిచిన వీరిని జిల్లా విద్యాధికారి రాము, ఉపాధ్యాయులు కె రాజేష్ ఎస్ ఓ , ఎం. రాజశేఖర్ డి ఎస్ ఓ, కోచ్ టీచర్ కె.చెంద్రశేఖర్ లు అభినందించారు ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభకు గీటురాయి

జిల్లా విద్యాశాఖాధికారి రాము

జగిత్యాల టౌన్ , ఏప్రిల్ 21, ప్రజజ్యోతి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశంతో రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా జగిత్యాల సమగ్రశిక్ష, విద్యాశాఖ





ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలకు హాజరైన జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ పోటీ పరీక్షలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తాయని, విద్యార్థులు అర్థం చేసుకుని చదివితే ఎప్పుడు పరీక్ష పెట్టిన విజయం సాధించవచ్చని, పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభకు గీటురాయి అని అన్నారు. ఈ నెల 19న ప్రతి మండలం లో మండల స్థాయి క్విజ్ పోటీలలో గెలుపొంది ఈరోజు జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు మరియు పాల్గొన్న ప్రతి విద్యార్థికి మెడల్స్, సర్టిఫికెట్లను మరియు జ్ఞాపికలను బహుమతులుగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు ఈ క్విజ్ లు నిర్మాణ,నిర్వహణ కు సహకరించిన గణిత,భౌతిక రసాయన,జీవ శాస్త్ర ఫోరం సభ్యులు శ్రీకాంత్ ,అశోక్,రాజగోపాల్,శ్రీనివాస్, చంద్రశేఖర్,సునీల్,తిరుపతి,రాజు లు మరియు రిసోర్స్ పర్సన్లు కడకుంట్ల అభయ్ రాజ్, దాసరి జయంత్, మాచర్ల మహేష్, అశోక్ లను జిల్లా విద్యాధికారి అభినందించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

### చెరువు మత్తడి కబ్జాపై మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి వినతిపత్రం

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):

జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తా గంగపుత్ర మత్స్య పారిశ్రామిక సంఘ సభ్యులు తిమ్మాపూర్ శివారులో గల ఊర చెరువు మత్తడిని కొందరు కబ్జాదారులు మత్తడి కబ్జా చేస్తున్నారని అధికారులకు తెలుయజేసిన పట్టించుకోవడం లేదు ఇట్టి చెరువుల పైన మా యొక్క గంగపుత్రుల 500 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాం మాకు మా చెరువుల పైన మాకు హక్కు కల్పించి కబ్జాదారుల నుండి కాపాడాలి అని తాటిపర్తి జీవన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన జీవన్ రెడ్డి వెంటనే అధికారులతో మాట్లాడి కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



## సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

ఎన్నికల హామీల అమలుకోసం పోరాడాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్

చొప్పదండి, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి):

గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్




పిలుపునిచ్చారు. సోమవారం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిపిఐ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు .అందులో భాగంగానే ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కేంద్రంలో,రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న వారిని హామీలను అమలు పరుచాలని పోరాటాలు చేయాలని అన్నారు. సిపిఐ పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలని అన్నారు.సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలుఅవుతుందని పేర్కొన్నారు.మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాలతో సమ సమాజ స్థాపనే లక్ష్యంగా దోపిడీ లేని సమాజం కోసం అంతరాలు లేని వ్యవస్థ కోసం దేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ అని చెప్పారు. కార్మిక, కర్షకుల సమస్యలతో పాటు దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతూ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం పోరాడుతున్న ఏకైక పార్టీ అని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కేవలం కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు సంపన్న వర్గాలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు .ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆలస్యం అవుతుందని,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, పెన్షన్లు పెంపు, రైతుల ఋణమాఫీ తదితర హామీలను వెంటనే నేర వేర్చాలని లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని సృజన్ కుమార్ హేచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, మండల నాయకులు లంక అజయ్,శ్రీనివాస్ పవన్, సిద్దార్థ్, రాజయ్య, కనుకవంశీ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ

30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి)

ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.

సోమవారం గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై





అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు తమ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో తో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు.

వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు.ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చుని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం సుమారు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వరి వేయొద్దని హెచ్చరిస్తే తమ ప్రభుత్వం వరిని ప్రోత్సహించడంతోపాటు సన్న వడ్లను పండించే రైతుకు క్వింటాలకు రూ.500 బోనస్ కూడా ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి కుడి, కాల్వ ఎడమ కాలువలో నీటిపారుదల వ్యవస్థకు కృత నిశ్చయంతో ఉన్నామని తెలిపారు. నారాయణపూర్ జలాశయ పరిధిలో భూమి కోల్పోయిన వారికి త్వరలో నష్టపరిహారం జమ అవుతుందని అన్నారు. ప్రజల, రైతుల సంక్షేమ తమ ప్రభుత్వ ధ్యేయంగా చెప్పారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాసిల్దార్ స్థాయిలో పరిష్కారమయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. తాను నిధుల్లో చేరేటప్పుడు 11 వేల భూ సమస్యల దరఖాస్తులు పెండింగ్లో ఉండేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవోలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారాలను విభజించడం వల్ల ప్రస్తుతం 2300 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు కూడా మోక్షం కలగనుందని అన్నారు. రెండంచెల అప్పిలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్,తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి)





ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న అవుదుర్తి కళ్యాణి, అవుదుర్తి కళ, కనుకుంట్ల మహితతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. 100 శాతం ఇండ్లు స్లాబ్ లెవెల్ కి చేరేలా లబ్దిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ, ఎంపిడిఓ రాము, ఇతర అధికారులు ఉన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

### ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శన

గంగాధర మండలం గర్శకుర్తిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ను జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తపోటు, షుగర్ వ్యాధి ఉన్న వారికి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వారికి అవసరమైన మందులు ప్రతినెలా అందజేయాలని తెలిపారు. అతి తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహార పునరావాస కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. గర్షకుర్తి గ్రామంలోని మహిళలందరికీ ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచిత ఆరోగ్య పరీక్షలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, డిపిఓ స్వామి పిహెచ్సి వైద్యులు రాణి, స్వాతి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

చొప్పదండి, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలంలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి జె .భాగ్యలక్ష్మి ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. తనిఖీలో ఎరువుల స్టాకు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ విత్తనాలు గాని నకిలీ



ఎరువులు గాని రైతులకు విక్రయించవద్దని హెచ్చరించారు. విక్రయించిన ఎరువులకు బిల్లులు ఇవ్వాలని, స్టాకు రిజిస్టర్లు సక్రమంగా మెయింటైన్ చేయాలని ఆదేశించారు. వెంట ఏవో వంశీకృష్ణ ఉన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అందించారు: ఎంఈఓ

చొప్పదండి ,ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి):

రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రుచేంద్రమని క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అందించారని ఎంఈఓ



శ్రీనివాస్ అభినందించారు. 36 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని సోమవారం పదవి విరమణ చేసిన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాఎం ఈ ఓ మాట్లాడుతూ రుచేంద్రమని శాంతి స్వభావంతో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజిరెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్, రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రంగన్న, శ్రీనివాసరావు, రాజయ్య, దామోదర్, రంగోజు శ్రీనివాస్, జ్యోతి, యశోద, పుష్పలత, ఇందిరా, సముద్రాల అంజయ్య, శ్రీవాణి, శారద, సురేందర్, మల్లికార్జున్, ఉమాదేవి, శాంతి, కిరణ్, హరిచరణ్, శ్రీనివాసరెడ్డి, వేణు, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):

చొప్పదండిమండలం రుక్మాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 3.25 కోట్లతో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలల నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. స్వయాన ముఖ్యమంత్రే విద్యాశాఖనుపర్యవేక్షిస్తుండటంతో ప్రతీ పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ, పిల్లలకు కడుపు నిండా భోజనం అందించాలని డైట్ ఛార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కే జి బి వి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్ల పై డేగ కళ్ళతో పర్యవేక్షణ

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.సోమవారం రామగుండం నియోజక వర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు కు పగడ్బందీ



ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి నాలుగో సారి కటింగ్ లేకుండా కొనుగోలు జరుగుతున్నట్టు చెప్పారు.వడ్ల సెంటర్లలో ఎలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు డేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పాలనలో కటింగ్ ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు.తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు.సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు ధైర్యంగా ఉండవచునని,48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే చెప్పారు.రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు.ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని,గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రూ.1234 కోట్లు అందించగా అందులో ఒక్క రామగుండం నియోజకవర్గంలోనే అత్యధికంగా బోనస్ ను రైతులు పొందారని గుర్తు చేశారు.త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు.

## నర్సరీలో మొక్కల సంరక్షణపై హార్టికల్చర్ అధికారి బెల్లం రాధిక పరిశీలన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక నగరపాలక సంస్థ పరిధిలోని నర్సరీని హార్టికల్చర్ అధికారి బెల్లం రాధిక ఈరోజు సందర్శించారు. మొక్కల పెంపకం పద్ధతులను పరిశీలించిన ఆమె, వాటి పెరుగుదల, సంరక్షణ పద్ధతులను పరిశీలించి . మొక్కలకు తగిన నీరు అందుతున్నదా లేదా, పోషక పదార్థాలు సకాలంలో అందిస్తున్నారా అనే అంశాలపై ఆమె ప్రత్యేక దృష్టి



సారించారు. ఈ సందర్శన సందర్భంగా నర్సరీ వర్కర్లతో చర్చించారు. వారు మొక్కల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. ముఖ్యంగా వేసవికాలంలో మొక్కలకు నీరు ఇవ్వడంలో తీసుకోవలసిన శ్రద్ధ, పోషక ఎరువుల వినియోగం, సేంద్రియ పద్ధతుల ప్రాధాన్యతల గురించి స్పష్టంగా అవగాహన కలిగించారు. నర్సరీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాక, ప్రతీ మొక్క ఆరోగ్యంగా ఎదగడం కోసం నిత్య పరిశీలన అవసరమని తెలిపారు. వాతావరణ మార్పులతో వచ్చే ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్శన అనంతరం నర్సరీ అభివృద్ధి కోసం కొన్ని కీలక సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్రను వివరించడంతో పాటు, ప్రతి ఒక్కరు వాటిని సంరక్షించాలనే బాధ్యత తీసుకోవాలని అన్నారు.

## వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

డాక్టర్ వై ఉపేందర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

సోమవారం ఆర్ డి డి వరంగల్ ఆదేశానుసరం ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ తల్లంపాడు " పోషణ పక్షణ "18-04-2025 %శీ% 22-04-2025 లో భాగంగా యుపిఎస్ అంగన్వాడీ కేంద్రం లో రక్తహీనత, పోషకహారం ప్రాముఖ్యత, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ వై. ఉపేందర్ సీనియర్ మెడికల్






ఆఫీసర్ వివరించారు. తదుపరి ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించి దాదాపు 40 మంది విద్యార్థులకి మందులు పంపిణి చేశారు. తదనంతరం యోగ శిక్షకురాలు శ్రీవాణి యోగ ప్రాముఖ్యత ను వివరించి విద్యార్థులచే యోగ ఆశనాలు వేయించారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సిబ్బంది ఎల్ . వజ్రమ్మ ఫోర్మసీస్ట్, లింగయ్య . ఎం ఎన్ ఓ,స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, మరియు ఉపాధ్యాయులు పాల్గొని మాకు అన్ని విధాలుగా సహకారం అందించారు

## భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలన్నిటికీ పరిష్కారం

**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించింది**

**రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి**

**ఖమ్మం రూరల్ మండల రైతు అవగాహన సదస్సులో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరిట రైతులను చాలా ఇబ్బంది



పెట్టారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏడాది పాటు ఎంతో శోధించి భూ భారతి చట్టాన్ని రూపొందించారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం లో నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా.. అసైన్డ్, సీలింగ్, సాదా బైనామా.. తదితర భూ సమస్యలకు కచ్చితంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో రైతుల గోసలు పట్టించుకున్న నాధుడే లేరని అన్నారు తనకు మాదాపూర్ గ్రామంలో 40 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని కరోనా సమయంలో రెండేళ్లు ఆ గ్రామ వెళ్ళకపోవడంతో వేరే ప్రాంతంలో ఉండే ఒక వ్యక్తిపై కొంత భూమి ఎక్కిందని అప్పట్లో ధరణి ద్వారా సమస్య పరిష్కారం కాకపోవటంతో కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చిందని ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆర్డీఓ నరసింహారావు హాజరైనారు. ఈ సదస్సులో రైతులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ గుడి ఛైర్మన్ వీరారెడ్డి, సంఘమేశ్వర స్వామి ఛైర్మన్ .. మద్ది వీరారెడ్డి, బుజంగారెడ్డి ఏ. యం. సి డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి , మద్ది కిశోర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు బోడ వెంకన్న, పేరుమళ్ళ రవి, ధరవత్ బాబు, తేజవత్ పంతులు, బానోత్ పాప నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తా

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

ఎంపీ లాడ్స్ విధులతో మంజూరు చేసిన 8 ఫ్రీజర్ల అందజేత

రోగుల సౌకర్యార్థం రెండు బోర్లు వేయించేందుకు హామీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ అభివృద్ధికి, రోగుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మార్చురీకి ఎంపీ లాడ్స్ నిధులు రూ.8 లక్షలతో కేటాయించిన 8 ఫ్రీజర్లను అందజేశారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్ ను పరిశీలించారు. వైద్యాధికారుల విజ్ఞప్తి మేరకు స్పందించి.. రెండు బోర్లు వేయిస్తామని అభయమిచ్చారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. వైద్య సిబ్బంది, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా.. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఫ్రీజర్ల కొరత ఉన్నట్లు తెలిసిందని.. మంత్రిగారి సూచన మేరకు ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఏర్పాటు చేయించానని తెలిపారు. ఆస్పత్రి పాత భవనం స్లాబ్ పెచ్చులు ఊడుతున్నాయని మరమ్మతులకు నిధుల కేటాయింపు కోసం కృషి చేస్తానని అన్నారు. తాను, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కలిసి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిని హాస్పిటల్ తనిఖీకి తీసుకొస్తామని అన్నారు. ఖమ్మం ఆస్పత్రికి ఎంతో పేరు ఉందని.. గతంలో మహబూబాబాద్, తదితర దూర ప్రాంతాల నుంచి కూడా రోగులు వచ్చే వారని తెలిపారు. వైద్య చికిత్స పై ఫిర్యాదులు అందుతున్నాయని, ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో..:లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్



బాబు రత్నాకర్ డాక్టర్ బి కిరణ్ ఉద్యోగ సంఘ నాయకులు నందగిరి శ్రీను, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు మిక్కిలినేని నరేందర్, ముస్తఫా, లింగాల రవికుమార్, మియా భాయ్, కాంపాటి వెంకన్న, మాజీద్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ళ దొంగలు అరెస్ట్

18 మోటర్ సైకిళ్ళు, సుమారు 12,45,000/- విలువ గల సొత్తు స్వాధీనం

పెనుబల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం విఎం బంజర పోలీసులు అనుమానాస్పద ఇద్దరు వ్యక్తుల నుండి సుమారు 12,45,000 రూపాయల విలువ గల 18 మోటర్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అనగా 20 ఎప్రిల్ 2025





న సాయంత్రం 03.15 గంటల సమయంలో వి.యం బంజర పోలీస్ స్టేషన్ ముందు వి.యం బంజర ఎస్సై కె. వెంకటేష్ తన సిబ్బంది తో వాహనాలు తనికి చేయుచుండగా అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు ఖమ్మం వైపు నుండి వి. యం బంజర వైపు వస్తున్న రెండు మోటార్ సైకిళ్ళ మీద వస్తున్న ఇద్దరి వ్యక్తులను అపి తనిఖీ చేయగా మోటార్ సైకిళ్ళకు సంబందించిన ఎటువంటి పేపర్లు చూపకుండా తడబడుతూ సమాదనం సరిగా చెప్పనందున అనుమానంతో అట్టి వ్యక్తులను విచారించగా వారి పేర్లు 1). మక్కెళ్ల నాగరాజు (తండ్రి కోటేశ్వరరావు), వయసు 26 సంవత్సరాలు, కులం వడ్డెర, వృత్తి తాపీపని అని ,అర్బన్ కాలనీ దమ్మపేట గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మరియు 2), చల్లా శివప్రసాద్ (తండ్రి వీరబాబు),వయసు 28 సం.లు, కులం వడ్డెర, వృత్తి కారు డ్రైవరు తుంబూరు గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా, ప్రస్తుతం నివాసం ద్వారకాపురి కాలనీ, సత్తుపల్లి అని చెప్పారని గత కొంత కాలంగా విఎం బంజర పోలీస్ స్టేషన్ పరిదిలో 07 మోటార్ సైకిళ్ళను, సత్తుపల్లిలో 03 మోటార్ సైకిళ్ళను, వేంసూర్ పోలీస్ స్టేషన్ పరిది లో 03 మోటార్ సైకిళ్ళను ఏలూరు జిల్లా పెద్ద వేగి లో 01 మోటార్ సైకిల్ ను, అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం ఏరియా లో 04 మోటార్ సైకిళ్ళను మొత్తం 18 మోటార్ సైకిళ్ళను దొంగతనం చేసి వాటిని పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామంలో నలుగురు వ్యక్తులకు ఓర్సు వెంకట నారాయణ, పందేళ్ల సింహాద్రి, తిరుమలకొండ కొండలరావు, బతుల కొండలరావు అను వ్యక్తులకు 04 మోటార్ సైకిళ్ళను. అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో నలుగురు వ్యక్తులు దేరంగుల నాగ సాయి (సాయి), ఉప్పతల సతీష్, ఉప్పతల గోపి, ఉప్పతల రాజు అను వారికి 04 మోటార్ సైకిళ్ళను అమ్మి వచ్చిన డబ్బులను ఇద్దరం సమానంగా పంచుకొని వాటితో మద్యం తాగి, కోడి పందేలు, పేకాట ఆడి తమ జల్సాలకు ఖర్చు పెట్టుకున్నారని తెలిపారు. వి యం బంజర పోలీస్ స్టేషన్ పరిది లో న్యూ పంజాబీ ధాబా వద్ద, తిరువూరు రోడ్డు లో హొటల్ ముందు దొంగిలించిన రెండు మోటార్ సైకిళ్ళను ఎన్ఎస్పి కాల్వ ప్రక్కన్న దాచి పెట్టి సోమవారం వాటిని తీసుకొని రాజపురం వెళ్ళి వారి బందువులకు అమ్ముకోవడానికి వెళుతున్నామని చెప్పారని తెలిపారు. ఇట్టి సుమారు 12,45,000 రూపాయల విలువైన 18 మోటార్ సైకిళ్ళను స్వాదినం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ దవాఖానాల్లో సకల సౌకర్యాల కల్పనకు నిరంతర కృషి

పేదలకు ప్రభుత్వం వైద్యం చేరువ కావాలి

పాల్వంచ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి లో అందుబాటులోకి వైద్యం

రూ 1కోటి నిధులతో ఆధునిక థియేటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :

పాల్వంచ ప్రభుత్వ దవాఖానాల్లో సకల సౌకర్యాల కల్పనకు నిరంతర కృషి చేస్తున్నట్టు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. సోమవారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి(సిహెచ్ సి) లో రూ 1కోటి నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్థోపెడిక్, ఇ.ఎన్. టి. డెంటల్, కంటి, ఓపిడి ఆపరేషన్ థియేటర్ల ను ఎమ్మెల్యే కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చిందని, విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వివిధ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సరైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ , కె సుజాత, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొండా వెంకన్న, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మనెం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య



విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, పైడిపల్లి దుర్గా మహేష్, కుమార్ రాజు విజయ్, రాము, శాంత వర్ధన్, సుమ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య బలోపేతం కావాలి

**పేదల బడుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం**

**నవ భారత్ సిఎస్ఆర్ నిధుల అభివృద్ధికి మరింత సాకారం**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**రూ.37లక్షల నవ నిధులతో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతిగది, టాయిలెట్స్ ప్రారంభం**

**రూ.12లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం**

కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :

పాల్వంచ కార్పొరేట్ ప్రైవేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్య బలోపేతం కావాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. సోమవారం నవభారత్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో రూ: 37 లక్షలతో మండల పరిధిలోని కేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గది టాయిలెట్, పట్టణ పరిధిలోని పాలకోయతండాలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు, మారుమూల ప్రాంతాలు అభివృద్ధికి సి ఎస్ ఆర్ నిధుల అభివృద్ధికి మరింత సాకారం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ కె సుజాత, నవభారత అధికారులు ఎంజీఎం ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొండా వెంకన్న, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు,



మనెం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, ఆదినారాయణ, పైడిపల్లి దుర్గా మహేష్, ఉపేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రివర్ సైడ్ రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

డిస్ట్రిక్ట్ గవర్నర్ డా బూసిరెడ్డి శంకర్ రెడ్డి

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 21,ప్రజాజ్యోతి :

భద్రాద్రిలో రోటరీ క్లబ్ రివర్ సైడ్ సేవలు అభినందనీయమని, పేద వారికి సేవ చేయటం ఎంతో ఆనందం కలిగిస్తుందని, వికలాంగుల కు వీల్ చైర్ లు ఇవ్వడం సంతోషంగా ఉందని రోటరీ తాజా మాజీ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం అధ్యక్షులు డా.మదిపెద్ది రమేష్ బాబు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు వారి సహకారంతో వికలాంగులకు సోమవారం వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శంకర్ రెడ్డి మాట్లాడుతూ... భద్రాద్రి లో రోటరీ క్లబ్ రివర్ సైడ్ సేవలు



అభినందనీయమని, పేద వారికి సేవ చేయటం ఎంతో ఆనందం కలిగిస్తుందని, వికలాంగులైన ఆళ్ల సారిక, బొక్క భానుతేజ, మాధవిలకు వీల్ చైర్ లు ఇవ్వడం సంతోషంగా ఉందని చెప్పారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు 5 వీల్ చైర్ లు పంపిణి చేశామని, వికలాంగులకు పంచడం ఆనందం గా ఉందని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంజి సంపత్ , కోశాధికారి ధనకొండ రాఘవయ్య, క్లబ్ సభ్యులు బాచినేని రామకృష్ణ, హరిత మిత్ర డాక్టర్ గోళ్ల భూపతి రావు, యశోద ఫౌండేషన్ సభ్యులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు , మేకల లత, రాయల రాము, అప్పనదాస్ బాబు , రాజు పెరియార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షురాలికి ఘన సన్మానం

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి :

భద్రాద్రి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నికైన కమల రాజశేఖర్ ని భద్రాచలం పట్టణ ప్రముఖులు గోళ్ళ భూపతిరావు, పల్లంటి దేశప్ప, కృష్ణార్జునరావు శాలువాతో సన్మానించి, గులాబీ మొక్కను అందించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో ఎంతో అనుభవం ఉన్న కమల రాజశేఖర్ ని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, వారికి ఎప్పుడూ మా సహకారం అన్నివేళలా ఉంటుందని అన్నారు.

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కుంజా సంతోష్ కుమార్

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 21, ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర స్థాయి కమిటీ ఇటీవల నిర్వహించిన నియామక ప్రక్రియలో భాగంగా, పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు కుంజా సంతోష్ కుమార్ గిరిజన మోర్చా రాష్ట్ర



కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి . కిషన్ రెడ్డికి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్ కి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సమయంలో, గిరిజనుల హక్కుల కోసం కృషి చేయడం, గిరిజన యువతలో చైతన్యం నింపడం, పార్టీ సిద్ధాంతాలను, పార్టీ కార్యకలాపాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావజాలాన్ని రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోకి తీసుకెళ్లేందుకు తన శక్తివంచనలేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## అన్నపురెడ్డిపల్లి శివాలయంలో మహా అన్నదానం

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అభిషేక కార్యక్రమాలు అత్యంత వైభవంగా ఆలయంలో నిర్వహించబడినవి. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. అన్నదాన కార్యక్రమం హెచ్ సి ఎస్ కంపెనీ



మంతెన కేశవరావు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంత భక్తులు, గ్రామస్తులు పాల్గొని ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. భక్తులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవాలయం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# సాగులో ఉన్న ప్రతి రైతుకు ' భూభారతి 'తో న్యాయం..!

**ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది**

**మే 1 నుండి అన్ని జిల్లాల్లో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక**

**ప్రతి గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తాం**

**తొమ్మిది లక్షల 25 వేల సదా బైనామాలకు లభించనున్న పరిష్కారం**

**ప్రతి భూమికి సర్వే మ్యాప్ ఏర్పాటుకు గాను 6000 మంది లైసెన్సుడ్ సర్వేయర్ల వినియోగం**

**10,695 మంది గ్రామ పరిపాలనాధికారుల ఏర్పాటు**

**ఆధార్ లాగా భూధార్ కార్డులు పంపిణీ**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 21,(ప్రజాజ్యోతి): భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా, చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టుపూర్తవుతుందన్నారు. జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలనుపరిష్కరించుకోవచ్చన్నారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లనునియమించనున్నామని, ప్రతిగ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనినిపరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులుఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులుబాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,చందంపేట మండలంలోని పలు గ్రామాలలో అటవీ భూములకుపట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలనుఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలనుపరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీలుఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గంలోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్లతో ఏదుల నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని, దీని ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని ,దీంతో పాటు, చిన్న చిన్న లిఫ్టులన్నిటిని పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతితీసుకువచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలుచేస్తున్నదని ,వీటన్నిటినివినియోగించుకోవాలని కోరారు. శాసన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ధరణిలో అనేక సమస్యలు ఉండేవని సాగు కాలాన్ని తీసివేశారని, అలాగే కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేయడం జరిగిందని, వీటన్నిటినిపరిష్కరించేందుకు భూ భారతి తీసుకు వచ్చిందని, డీ ఫారెస్ట్ భూములు పరిష్కరించే దిశగా ఆలోచించాలని, నల్గొండ జిల్లాలో సర్వేయర్లు తక్కువగా ఉన్నందున మండలానికి ఒక సర్వేయర్ ను నియమించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలుఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అందరికీ మేలు జరిగేలా భూ భారతిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 2020లో వచ్చిన ధరణి వల్ల చందంపేట మండలంలోని 6 గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, భూ భారతి ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30వ రోజు పని పూర్తవుతుందని, ఒకవేళ కానట్లయితే 31వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు. ఈ అధికారాలు ఆర్డీవోకు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం ఏర్పాటు చేసే అవకాశం, సంవత్సరానికి ఒకసారి భూమి రికార్డులను అప్డేట్ చేసె అవకాశం భూ భారతి లో ఉన్నాయని కలెక్టర్ వేల్లడించారు.చందం పేట మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించా ల్సిన అవసరం ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్రపవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ప్రిన్సిపల్ డా,జె. ప్రసన్నకుమారి



గరిడేపల్లి,ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి): మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష 27వ తేదీన నిర్వహించనున్నట్లు గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.7వ తరగతి నుంచి పదో తరగతిలో ప్రవేశాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వ రకు పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు.స్థా నిక మోడల్ స్కూల్లోనే ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు.ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు సోమవారం నుంచి వెబ్సైట్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని ప్రసన్న కుమారి తెలిపారు.పరీక్షా కేంద్రానికి అర్ధగంట ముందు చేరుకోవాలని పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం

చిట్యాల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి): చిట్యాల మండలము ఏపూరు గ్రామం అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సిడిపిఓ లావణ్య హాజరై మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాల గురించి





వివరించడం జరిగింది. 1000 రోజుల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు గర్భభతులు ఆకుకూరలు పండ్లు పాలు గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ,సూపర్వైజర్ నకరికంటి సునీత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, అంగన్వాడీ టీచర్లు ఎన్ హంసమ్మ, డి ధనలక్ష్మి,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన సందర్బంగా అన్నదాన కార్యక్రమం

ఉజ్జిని హనీష్ రావుని ఆశీర్వద్దించిన అనాధ వృద్దులు

చింతపల్లి ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి) చింతపల్లి మండలం గడియాగౌరారం గ్రామానికి



చెందిన ఉజ్జిని హనీష్ రావు పుట్టినరోజు సందర్భంగా తన మిత్రుడైనా ప్రముఖ వ్యాపారవేత్త వరికుప్పల వెంకట్రాములు తన సొంత ఖర్చులతో మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ వృద్దాశ్రమంలోని అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమంతో పాటు పండ్లు పంపిణి చేసి వృద్ధుల దీవెనలు అందుకున్నారు.అనంతరం వెంకట్రాములు మాట్లాడుతూ తన స్నేహితుడైనా ఉజ్జిని హనీష్ రావు జన్మదిన వేడుకలో వృద్దుల అన్నదానంతో పాటు పండ్ల పంపిణి చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు ఏదో ఒక సందర్భంగా వృద్ధులతో పాటు అనాధలకు సంపూర్ణ ఆహారాన్ని అందించి వారికీ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాపయ్య,రాజశేఖర్, శివ,రమేష్, మున్నా,శివ, రాహుల్, జానీ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ భారీ బహిరంగ సభకు తరలిరావాలి

ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు

గుండాల, ఏప్రిల్21(ప్రజా జ్యోతి) 27న వరంగల్ ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్య లు పిలుపునిచ్చారు. సోమవారం గుండాల మండలం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల వద్దు కోనే నాధుడే కరువయ్యారని అన్నారు. రైతులు ఆత్మహత్యలు



చేసుకుంటుంటే పరామర్శించే వారే లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. సన్న బియ్యం భోజనం పేరుతో, భోజనం చేస్తున్నారు. రైతు బీమా, రైతు బంధు , గృహ లక్ష్మి, పథకం అందని వాళ్ళ ఇళ్లకు వెళ్లి భోజనం చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్న స్థానిక ఎన్నికల నిర్వహించకపోవడం చూస్తుంటే ఓడిపోతామనే భయం పట్టుకుంది అన్నారు. రైతులకు సబ్బండ వర్గాల ప్రజలకు నేనున్నానని భరోసా ధైర్యం నింపడానికి ఎల్కతుర్తి బహిరంగ సభకు వస్తున్న బి ఆర్ ఎస్ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్య మంత్రి కె సి ఆర్ సభకు తరలిరావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి మాజీ చైర్మన్ గోంగిడి మహేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, ముగల శ్రీనివాస్, నాయకులు గడ్డమీది మహోదయ, రంజిత్ రెడ్డి , అనిల్,నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి) ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే రజతోత్సవ భారీ బహిరంగ,సభను, జయప్రదం చేయాలని భువనగిరి నియోజ కవర్గ మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి





ఆధ్వర్యంలో సోమవారం బి ఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్లో ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించే సభకు భువనగిరి నియోజకవర్గం నుండి అత్యధిక శాతంలో ఎస్సి,ఎస్టీ బీసీ మైనారిటీ లు సభకు కదిలి రావాలని అన్నారు.అలాగే భువనగిరి నియోజకవర్గనికి 200, బస్సులు, మరియు కార్లు సమకూర్చడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేసే అరాచకాలను అన్యా యాలను ప్రజలకు తెలిసే విధంగా ఈ సభ నిర్వహించ నున్నట్లు తెలిపారు.కావున ఇట్టి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి కాంటెస్ట్ ఎంపీ క్యామ మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజ నేయులు వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ ప్రధాన, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఖాజా అజీమోద్దీన్, నాజియా రహేమాన్,మైనారిటీ నాయకులు ఎండీ నయీమ్,ఎండీ అంజద్ ఇస్మాయిల్ ఎండి రహీం ముజీబ్,భువనగిరి,పట్టణ యూత్ వింగ్ లీడర్ సయ్యద్ ఆమేర్,నాయకులు నాగారంసూరజ్ మోత్కుపల్లి అజయ్ మహిళా నాయకు రాలు సిద్దుల,పద్మా,రత్నపురం రోజా తదితరులుపాల్గొన్నారు.

## మజ్లిస్ కోసమే పోటీకి భారాస దూరం

మొదటిపేజీ తరువాయి..

పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్లు పోటీ- చేయకుండా మజ్లిస్కు అండగా నిలబడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ బెదిరుస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ- చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్లు పోటీ- చేయకుండా మజ్లిస్కు అండగా నిలబడుతున్నాయి. ఎన్ని-కై-న కార్పొరేటర్లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది. ఇది తమకు ఓటు- వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్కు ఓటు- వేయలేదు. బీజేపీని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ- చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టు-కుని ప్రచారం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ రజాకర్ పార్టీ అవునా? కదా? రాహుల్ గాంధీ చెప్పాలి.మజ్లిస్ పార్టీ మోచేతి నీళ్లు ఎందుకు తాగుతున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. 15 నిమిషాల సమయం ఇస్తే వందకోట్ల హిందువుల సంగతి చూస్తామన్న మజ్లిస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పాలి. బయట ఈ రెండు పార్టీలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ- చేయడం లేదో చెప్పాలి. ఎవరిని గెలిపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేటర్లను పిలిచి ఓటు- వేయొద్దని ఎందుకు బెదిరిస్తున్నారు. మీకు చీము నెత్తురు ఉంటే ఎంఐఎంకు బహిరంగంగా ఎందుకు ఓటు- వేయరు. మీ బాస్ (ఒవైసీ)ను బుజగించేందుకు దూరంగా ఉండాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ పాత బస్తీలో డిపాజిట్ రాదని తెలిసినా పోటీ- చేసింది.. ఇప్పుడు ఎందుకు పోటీ- చేయడం లేదో చెప్పాలి. మజ్లిస్ పార్టీని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రెండు పార్టీలు పోటీ- పడుతాయి. ఇప్పటికే హైదారాబాద్ నగరంను ఎంఐఎంకు అప్పగించాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## నేడు తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటర్ ఫలితాలు విడుదల చేస్తారని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. మరో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొననున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయబోతున్నారు. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ఫలితాలను సీజీజీ ప్రాసెస్ చేసింది.. వాళ్ళకి వారం రోజుల టైమ్ కావాలని అడిగారు ఇచ్చాము.. 2 గంటల తర్వాత ఫలితాలు వెబ్ సైట్ లో అందుబాటు-లో ఉంటాయి.. సర్వర్ లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నాం.. 60 లక్షల జవాబు పత్రాలను కరెక్షన్ చేయడం జరిగింది.. పేపర్ కరెక్షన్ ప్రక్రియలో 18 వేల 500 మంది టీచర్లు పాల్గొన్నారు.. పారదర్శకత కోసం అన్ని సెంటర్ లలో సీసీ కెమెరాలు పెట్టాము.. ఆన్సర్ స్క్రిప్టులను రాండమ్ గా చెక్ చేసాము.. పరీక్ష ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు- రాకుండా లేకుండా అన్ని చర్యలు తీసుకున్నాం..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

చిట్యాల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) చిట్యాల మండలం నేరడ ప్రాథమిక పాఠశాలలో నల్లగొండ లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో 15 ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ మదన్మోహన్ రేపాల పాలుగొని ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లులకు కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరము మాట్లాడుతూ ఈ కార్యక్రమం చాలా విశిష్టమైనదని ప్రభుత్వ పాఠశాలలో చదివే



విద్యార్థుల తల్లులు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగించి కుట్టిన దుస్తులను ప్రదర్శించడం చాలా గొప్పగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగితే చాలామందికి ఉపయోగపడుతుందని భవిష్యత్తులో ఇట్టి కార్యక్రమానికి తన వంతు సహాయంగా మరొక కుట్టు మిషన్ కూడా ఇప్పిస్తానని తెలిపారు. లయన్ అశోక్ రెడ్డి గట్టుపల్లి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి తోటి వారికి ఎంతో కొంత సేవా చేయాలని నలుగురికి ఉపయోగపడేలా ఉండాలని కోరారు ఈలాంటి కార్యక్రమాలు ఎంతో సేవాస్ఫూర్తినిస్తున్నా యని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు,లయన్ సరళ,లయన్ కోడె సతీష్ కుమార్,చిలుకూరి రామకృష్ణ,అశోక్ రెడ్డి,మామిడి పద్మ,శారద, చంద్రావతి,రేపాల విజయలక్ష్మి,ఇందిరా తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం

మొదటిపేజీ తరువాయి..

హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటు-ంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. ๑

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967